
RNI : APTEL/2021/80255

# గరుడ ధాత్రి

GARUDA DHATRI DAILY తెలుగు దిన పత్రిక

GARUDA TELUGU

పబ్లిషర్ తిరుపతి | సంపుటి :05 సంచిక : 279 పేజీలు :08 | శుక్రవారం అక్టోబర్ 17 2025



## చంద్రబాబు, పవన్ విజన్ అద్భుతం..

# ఏపీకి అండగా ఉంటాం

-కర్నూలు జిల్లా నన్నూరులో ప్రధాని మోదీ భారీ బహిరంగ సభ

-రూ.13,429 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు వర్చువల్ శ్రీకారం

-డబుల్ ఇంజిన్ సర్కార్‌తో ఏపీలో శరవేగంగా అభివృద్ధి అని వెల్లడి

-చంద్రబాబు, పవన్ కల్యాణ్ నాయకత్వాన్ని కొనియాడిన ప్రధాని

-వికసిత్ భారత్' లక్ష్య సాధనలో ఏపీ కీలక భాగస్వామి అని ప్రశంస

-రాయలసీమ అభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని హామీ

ఆంధ్రప్రదేశ్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసికట్టుగా పనిచేయడంతో అభివృద్ధి పరుగులు పెడుతోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రూపంలో రాష్ట్రానికి శక్తిమంతమైన నాయకత్వం లభించిందని, ఈ డబుల్ ఇంజిన్ సర్కార్ పాలనలో గత 16 నెలలుగా ఏపీ అపూర్వ ప్రగతి సాధిస్తోందని ప్రశంసించారు. గురువారం కర్నూలు జిల్లా నన్నూరు వద్ద నిర్వహించిన 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్' భారీ బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు.

**రూ.13,429 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం**

ఈ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన, చేపట్టనున్న రూ.13,429 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు వర్చువల్ విధానంలో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. విద్యుత్, రైల్వే, జాతీయ రహదారులు, రక్షణ రంగాలకు చెందిన ఈ ప్రాజెక్టులు రాష్ట్రంలో కనెక్టివిటీని బలోపేతం చేస్తాయని, పరిశ్రమలకు ఊతమిచ్చి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయని ఆయన వివరించారు. ముఖ్యంగా ఈ ప్రాజెక్టుల వల్ల కర్నూలుతో పాటు పరిసర ప్రాంతాలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు.

**చంద్రబాబు, పవన్‌లపై ప్రశంసల వర్షం**

రాష్ట్ర నాయకత్వంపై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. "ఏపీలో విజన్ ఉన్న చంద్రబాబు, పవన్ కల్యాణ్ లాంటి నేతలు ఉన్నారు. వారికి కేంద్ర ప్రభుత్వ పూర్తి సహకారం కూడా ఉంది. వీరి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు దూసుకెళుతోంది" అని అన్నారు. ఏపీ అభివృద్ధికి కేంద్రం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. తెలుగులో "సోదర సోదరీమణులకు నమస్కారం" అంటూ ప్రసంగాన్ని ప్రారంభించిన మోదీ, అహోబిళం, మహానంది, మంత్రాలయం స్వాముల ఆశీస్సులు కోరుకుంటున్నట్లు తెలిపారు. తన జన్మస్థలమైన గుజరాత్‌లోని సోమనాథుడిని, కాశీ విశ్వనాథుడిని, శ్రీశైలం మల్లికార్జున స్వామిని స్మరించుకున్నారు.

**డబుల్ ఇంజిన్ సర్కార్‌తో ప్రగతి పరుగులు**

ఢిల్లీ, అమరావతి కలిసి పనిచేస్తుండటంతో అభివృద్ధి వేగంగా సాగుతోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. "గత 16 నెలల్లో డబుల్ ఇంజిన్ సర్కార్ కారణంగా ఏపీ అనూహ్య ప్రగతి సాధిస్తోంది. 2047 నాటికి మన దేశం వికసిత భారత్‌గా మారాలన్న లక్ష్యంలో ఆంధ్రప్రదేశ్ తన వంతు కీలక సహకారం అందిస్తోంది. 21వ శతాబ్దం 140 కోట్ల భారతీయులది" అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలే ప్రాధాన్యంగా తమ ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయని, అభివృద్ధే తమ విధానమని స్పష్టం చేశారు.

రాయలసీమ అభివృద్ధికి పెద్దపీట

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే రాయలసీమ అభివృద్ధి చాలా ముఖ్యమని ప్రధాని నొక్కిచెప్పారు. ఈ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పలు ప్రాజెక్టులు చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఓర్వకల్లు, కొప్పర్తిలలో ఏర్పాటు చేస్తున్న పారిశ్రామిక కారిడార్లు రాయలసీమ రూపురేఖలను మారుస్తాయని, ఇక్కడ పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన వివరించారు.

**పెట్టుబడులకు స్వర్గధామంగా ఏపీ**

ఆంధ్రప్రదేశ్, భారతదేశ అభివృద్ధిని ప్రపంచమంతా గమనిస్తోందని ప్రధాని అన్నారు. గూగుల్ లాంటి ప్రపంచ




ప్రఖ్యాత సంస్థ ఏపీలో భారీ పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చిందని గుర్తుచేశారు. "అమెరికా వెలుపల తమ అతిపెద్ద పెట్టుబడిని ఏపీలో పెడుతున్నట్లు గూగుల్ సీఈఓ స్వయంగా చెప్పారు. విశాఖలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) హబ్, డేటా సెంటర్, సబ్-సీ కేబుల్ వంటి భారీ ప్రాజెక్టులు రాబోతున్నాయి. ఈ సబ్-సీ కేబుల్ వ్యవస్థకు విశాఖ గేట్‌వేగా మారనుంది" అని మోదీ తెలిపారు.

**ఇంధన రంగంలో ఏపీ కీలక పాత్ర**

దేశ ఇంధన భద్రతలో ఏపీ కీలక పాత్ర పోషిస్తోందని ప్రధాని కొనియాడారు. గతంలో దేశంలో విద్యుత్ సంక్షోభాలు ఉండేవని, ఇప్పుడు తమ ప్రభుత్వం క్లీన్ ఎనర్జీ ఉత్పత్తిలో రికార్డులు సృష్టిస్తోందని అన్నారు. దేశంలో తలసరి విద్యుత్ వినియోగం 1400 యూనిట్లకు పెరిగిందని, ప్రతి ఇంటికి, పరిశ్రమకు సరిపడా విద్యుత్ అందుబాటులో ఉందని చెప్పారు. చిత్తూరు ఎల్‌పీజీ బాట్లింగ్ ప్లాంట్ రోజుకు 20 వేల సిలిండర్లు నింపే సామర్థ్యంతో పనిచేస్తోందని, సహజవాయువు పైప్‌లైన్‌తో 15 లక్షల ఇళ్లకు గ్యాస్ సరఫరా అవుతుందని వివరించారు.

# ఇది ప్రారంభం మాత్రమే

**-కర్నూలులో 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' భారీ బహిరంగ సభ**

**-హాజరైన ప్రధాని మోదీ, గవర్నర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న 'జీఎస్టీ సూపర్ సేవింగ్స్' ఒక ప్రారంభం మాత్రమేనని, రాబోయే రోజుల్లో మరిన్ని ఆకర్షణీయమైన పథకాలు, సంస్కరణలు తీసుకురానున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. గురువారం కర్నూలు జిల్లా శివారు నన్నూరు సమీపంలో నిర్వహించిన 'సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్' భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్రపతి జస్టిస్ అబ్దుల్ నజీర్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, కేంద్ర సహాయమంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీనివాసవర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఏర్పడిన 'డబుల్ ఇంజిన్ సర్కార్' వల్ల రాష్ట్రానికి రెట్టింపు ప్రయోజనం చేకూరుతోందని అన్నారు. రాష్ట్రంలో తాము అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలకు, కేంద్రం తీసుకొచ్చిన సూపర్ జీఎస్టీ తోడవడంతో ప్రజలకు 'సూపర్ సేవింగ్స్' రూపంలో లబ్ధి కలుగుతోందని వివరించారు. జీఎస్టీ సంస్కరణల ద్వారా దేశవ్యాప్తంగా 99 శాతం వస్తువులు 5 శాతం పన్ను పరిధిలోకి వచ్చాయని, ఇది ప్రజలపై పన్నుల భారాన్ని గణనీయంగా తగ్గించిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ అంశంపై ఇప్పటికే 98 వేల కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించామని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై చంద్రబాబు ప్రశంసల వర్షం కురిపించారు. "నేను ఎంతో మంది ప్రధానులతో కలిసి పనిచేశాను, కానీ మోదీ వంటి అసమానమైన నాయకుడిని ఎప్పుడూ చూడలేదు. ఎలాంటి విశ్రాంతి లేకుండా దేశ ప్రగతి కోసం నిరంతరం శ్రమిస్తున్నారు. ఆయన మనందరి భవిష్యత్తును కాపాడే నాయకుడు. సరైన సమయంలో దేశానికి లభించిన సరైన నేత మోదీ," అని అన్నారు. పాతికేళ్లుగా ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా ప్రజా సేవలో స్థిరంగా నిలిచిన మోదీకి ఈ 21వ శతాబ్దం చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ దార్శనికత వల్లే 2047 నాటికి ప్రపంచంలో భారత్‌ను అగ్రస్థానంలో నిలపాలనే లక్ష్యంతో దేశం ముందుకు సాగుతోందని చంద్రబాబు కొనియాడారు. ఆయన నాయకత్వంలోనే దేశ ఆర్థిక వ్యవస్థ 11వ స్థానం నుంచి నాలుగో స్థానానికి చేరిందని గుర్తు చేశారు. మాటలతో కాకుండా చేతలతో సమాధానం చెప్పే వ్యక్తి మోదీ అని,



'ఆపరేషన్ సిందూర్' ద్వారా దేశ సైనిక శక్తిని ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు. రాష్ట్రంలో మెగా డీఎస్సీ, పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ, స్త్రీ శక్తి, తల్లికి వందనం, దీపం-2, పెన్షన్ల పెంపు వంటి సూపర్ సిక్స్ పథకాలను విజయవంతంగా అమలు చేస్తూ ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ఈ సభకు భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చి నేతలకు మద్దతు తెలిపారు.

## బీసీ రిజర్వేషన్లు...

## సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి చుక్కెదురు

**-స్థానిక ఎన్నికల రిజర్వేషన్లపై తెలంగాణ ప్రభుత్వ పిటిషన్ కొట్టివేత**

**-50 శాతం పరిమితి దాటవద్దని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం**

**-పాత రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలకు వెళ్లవచ్చని ప్రభుత్వానికి సూచన**

**-హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్నందున జోక్యం చేసుకోలేమని వెల్లడి**



8

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను పెంచాలన్న తెలంగాణ ప్రభుత్వ ప్రయత్నాలకు సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రిజర్వేషన్లు 50 శాతం పరిమితికి లోబడే ఉండాలని స్పష్టం చేసిన సర్వోన్నత న్యాయస్థానం, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను కొట్టివేసింది. అవసరమైతే పాత రిజర్వేషన్ల విధానంతోనే ఎన్నికలు నిర్వహించుకోవచ్చని ప్రభుత్వానికి సూచించింది.

# కర్నూలులో 'సూపర్ జీఎస్టీ' సభలో ప్రధాని మోదీపై మంత్రి లోకేశ్ ప్రశంసలు

కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలోని ప్రభుత్వాల కలయిక డబుల్ ఇంజిన్ సర్కార్ కాదని, ఇది డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ అని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ అభివర్ణించారు. వీరిద్దరి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి అత్యంత వేగంగా ముందుకు దూసుకెళుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

గురువారం కర్నూలు జిల్లా నన్నూరు వద్ద ఏర్పాటు చేసిన 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' బహిరంగ సభలో మంత్రి లోకేశ్ ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీపై ప్రశంసల వర్షం కురిపించారు. "నమో అంటే విక్టరీ. ఆయన ఏ కార్యక్రమం చేపట్టినా విజయమే" అని అన్నారు.

భారతదేశాన్ని ప్రధాని మోదీ తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుతున్నారని లోకేశ్ కొనియాడారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానిగా మోదీ 25 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్నారని గుర్తుచేశారు. మొదటి ఏడాది నుంచి ఇప్పటివరకు అదే స్ఫూర్తితో పనిచేస్తూ దేశాన్ని ముందుకు నడిపిస్తున్నారని తెలిపారు. "నమో అంటే దేశ ప్రజల నమ్మకం. ప్రజలకు ఆయనపై ఉన్న నమ్మకమే ఆయన బలం" అని పేర్కొన్నారు.

ప్రధాని మోదీ అందించిన సహకారం వల్లే విశాఖపట్నం ఉక్కు పరిశ్రమను కాపాడుకోగలిగామని, విశాఖ రైల్వే జోన్‌ను ఏర్పాటు చేసుకోగలిగామని లోకేశ్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. కేంద్ర,



రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఆంధ్రప్రదేశ్ శరవేగంగా అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జీఎస్టీ ప్రయోజనాలు, పెట్టుబడులు, పొదుపు పథకాలపై అవగాహన కల్పించేందుకు ఈ సభను ఏర్పాటు చేశారు.

# కాణిపాకం శ్రీ స్వామి వారిని దర్శించుకున్న గోపాలపురం ఎమ్మెల్యే



కాణిపాకం, అక్టోబర్ 16 ( గరుడ ధాత్రి న్యూస్) : కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకున్న పశ్చిమగోదావరి జిల్లా, గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మాదిపాటి వెంకట రాజు, స్వామి వారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రం, చిత్రపటాన్ని అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు, తదితరులు ఉన్నారు.ద

# పెనుమూరులో బై పాస్ రోడ్డు నిర్మించాలి !

## - పవన్ కళ్యాణ్ కు సుధాకర్ రెడ్డి విజ్ఞప్తి

పెనుమూరు,



చిత్తూరు జిల్లా, మండల కేంద్రమైన పెనుమూరులో బైపాస్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని టిడిపి అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ కు విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన రాసిన లేఖలో గ్రామంలో ట్రాఫిక్ సమస్య వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.బస్టాండు నుంచి బస్సులు సంతగేటు, హై స్కూలు, ప్రాథమిక పాఠశాల, బజారు మీదుగా కార్వేటినగరం వైపు వెళ్తున్నాయి అన్నారు. దీనితో ఒక్కో సారి ట్రాఫిక్ జామ్ అవుతోందని తెలిపారు. బస్టాండు తూర్పు వైపు నుంచి బజారు అవతల ఉన్న కార్వేటినగరం రోడ్డు వరకు 0.5 కి.మీ బైపాస్ రోడ్డు నిర్మాణం చేస్తే ఈ సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. ఇప్పటికే బస్టాండు నుంచి దాదాపు 150 మీటర్ల రోడ్డు ఉందని, మరో 500 మీటర్ల రోడ్డు నిర్మాణం చేస్తే సరిపోతుందని వివరించారు.ఈ మార్గం మాస్టర్ ప్లాన్ లో పొందు పరచి ఉందని అన్నారు.ఆరు నెలల క్రితం పెనుమూరు తహసీల్దారు సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక కూడా పంపారని తెలిపారు.గతంలో ఈ దారిలో రాక పోకలు జరిగేవి అన్నారు. ఒక వైసిపి నేత కుటుంబ సభ్యులు వంక, కమ్మవారి మిట్ట ( గాండ్ల వారి మిట్ట) కలిపి 2.5 ఎకరాలు ఆక్రమించుకుని దారిని అడ్డుకున్నారని ఆరోపించారు. అధికారులపై వత్తిడి తెచ్చి రోడ్డు నిర్మాణం చేపట్టకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. కూటమి పాలనలో కూడా వైసిపి నేతలు పెత్తనం చెలాయించడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే బైపాస్ రోడ్డు నిర్మాణం చేపట్టి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

# విద్యుత్ షాక్ తో బేకరీ యజమాని మృతి





పెనుమూరు : గరుడాద్రి విద్యుత్ షాక్ తో ఓ బేకరీ యజమాని మృతి చెందిన సంఘటన పెనుమూరులో గురువారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఉన్నాయి. పెనుమూరులో గత 20 సంవత్సరాలుగా స్వీట్ అండ్ బేకరీ నిర్వహిస్తున్న యాజమాని బాలమురుగన్(45) బుధవారం రాత్రి విద్యుత్ షాక్కు గురై మృతి చెందాడు. తన నివాసం వద్ద నీటి కోసం ఏర్పాటుచేసిన మోటర్ ను ఆఫ్ చేసేందుకు వెళ్లిన వ్యక్తికి విద్యుత్ షాక్ కొట్టడంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. దీంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న పెనుమూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతి చెందిన బాలమురుగన్ మృతదేహాన్ని పోస్ట్ మార్ట్ నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ అసలు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

# ప్రభుత్వ కార్యాలయాలు తనిఖీ



సోమల, అక్టోబర్ 16( గరుడ ధాత్రి న్యూస్ ): మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలను గురువారం జిల్లా ఇండస్ట్రియల్ అధికారి సోమల మండల ప్రత్యేక అధికారి సి సూరి బాబు, సోమల మండల ఎంపిడిఓ జీ.వి.ఎస్.వి ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. సోమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, సోమల బాలుర వసతి గృహాన్ని, సోమల పంచాయతీ హరిజనవాడలో ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా బాలుర వసతి గృహాన్ని పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని తెలిపారు విద్యార్థులకు అందిస్తున్న మౌలిక వసతులు గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సోమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డులు తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రానికి వస్తున్న రోగుల హాజరును పరిశీలించారు. సోమల పంచాయతీ హరిజనవాడలో ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ ను పరిశీలించి తగు సూచనలను తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఇండస్ట్రియల్ అధికారి , సోమల మండల ప్రత్యేక అధికారి సి సూరి బాబు, సోమల మండల ఎంపిడిఓ జీ.వి.ఎస్.వి ప్రసాద్ పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతి ఒకరు చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.

## -హ్యాండ్ వాష్ డే బహుమతుల ప్రధానోత్సవంలో ఎంఈఓ రవి

సత్యవేడు



.విద్యార్థులు ప్రతి ఒకరు చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తిరుపతి జిల్లా సత్యవేడు ఎంఈఓ రవి సూచించారు.గ్లోబల్ హ్యాండ్ వాష్ డే ను పురస్కరించుకొని గురువారం సత్యవేడు పట్టణం మెయిన్ స్కూల్లో విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్ యాంకర్ పానాసోనిక్ ఆర్థిక సాయంతో పాఠశాల హెచ్ఎం వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో పలువురు విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం జరిగింది. ముఖ్య అతిథులుగా పానాసోనిక్ హెచ్ఆర్ కిరణ్, విజయ వాహిని ప్రాజెక్ట్ అధికారి అరుణ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంఈఓ రవి మాట్లాడుతూ చేతులను అపరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల రోగాలు దరి చేరడానికి ఒక కారణం అన్నారు.ముఖ్యంగా భోజనం చేసేటప్పుడు చేతులను శుభ్రంగా కడుక్కోవాలన్నారు.



# మృతి చెందిన చంద్ర మౌళి కి కాకాణి నివాళ్ళు.

## -అక్కంపేట వచ్చిన గోవర్ధన్ రెడ్డి.



మనుబోలు. 16.10.2025.(గరుడ దాత్రి ) మండలంలోని అక్కంపేట గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన వైకాపా కార్యకర్త చంద్రమౌళి పార్థివ దేహానికి పూలమాలు వేసి జిల్లా వైకాపాఅధ్యక్షులు మాజీ మంత్రివర్యులు గోవర్ధన్ రెడ్డి నివాళు లర్పించారు. మండలం లోని అక్కం పేట గ్రామానికి గురువారం ఉదయం కాకాని గోవర్ధన్ రెడ్డి వచ్చారు. చంద్రమౌళి ఎందుకు చనిపోయాడు. వాళ్ళ కుటుంబ పరిస్థితులను ఆరా తీశారు. పార్టీ నాయకులు పల్లం రెడ్డి శ్రీహరి రెడ్డి. దండు అమర్నాథ్ రెడ్డి. అంబటి శ్రీనివాస్ రెడ్డి.తో మాట్లాడారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కాకాని వెంట ఎంపీపీ గుండాల వజ్రమ్మ మండల వైకాపా అధ్యక్షులు బి హరి గోపాల్ రెడ్డి. వెంకటాచలం వైకాపా నాయకుడు మందల వెంకట శేషయ్య. తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన శాఖ వారిచే అభివృద్ధి దిశలో భాగంగా రైతులకి కలిమికాయల మొక్కలు పెంపకానికి ప్రభుత్వం ప్రోత్సాహం



కుప్పం అక్టోబర్ 16) గరుడ దాత్రి న్యూస్)శాంతిపురం, రామకుప్పం, కుప్పం మూడు మండలాల్లో ను 10వేల కలిమికాయల మొక్కలను ప్రభుత్వం ఉచితముగా సబ్సిడీ రూపంలో అందిస్తుంది రైతులు ఈ అవకాశాన్ని అందిపుచ్చు కోవాలని మాజీ టీడీపీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు తెలిపారు.ఉద్యాన శాఖ ఆఫీసర్ విజయ మాటాడుతూ రైతులు మామిడి పంటలు వేసి చాలా మంది నష్టపోతున్నారు దయచేసి రాబోయే రోజుల్లో కలిమికాయలపంటనుపండించి నట్లయితే మంచి గిట్టు బాటు ధరలు అందుతాయాని డైరెక్ట్ గా చేను దగ్గరకే వచ్చిఈ కలిమ్ పండ్లను మార్కెట్ వారు కొనుగోలు చేస్తారని బేకరీ వంటిషాప్ తయారు చేసే ఫుడ్స్ కి ఇవ్వి వాడుతారని మంచిగిరాకీఉన్నటువంటిపండ్లని ఉద్యాన శాఖ ఆఫీసర్ విజయ తెలియచేసారు.టీడీపీ ప్రభుత్వంఇలాంటికార్యకార్యక్రమాలుచే రైతులకు ప్రోత్సాహదిశగా ఎన్ డి ఏ టీడీపీ కూటమిప్రభుత్వములు రైతులుకి అండ దండ గా ముందుండి నడిపిస్తున్నాయని మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు వ్యాఖ్యణించారు

## వినాయక సదన్ నూతనంగా నిర్మించిన 3, 4, అంతస్తుల రూములో పరిశీలించిన దేవస్థానం ఈవో



కాణిపాకం, అక్టోబర్ 16 ( గరుడ ధాత్రి న్యూస్ ) : కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణధికారి పెంచల కిషోర్ దేవస్థానం వసతి సముదాయం వినాయక సదన్ లో నూతనంగా నిర్మించిన 3, 4, అంతస్తులోని రూములను గురువారం పరిశీలించారు. రూముల్లో నూతన ఫర్నిచర్ శాంపిల్స్ తదితర వాటిని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ.ఈ వెంకటనారాయణ, ఏ.ఈలు, అరవింద్, పవన్, తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్, ఎంపీతో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ భేటీ.

చిత్తూరు అక్టోబర్ 16 ( గరుడదాద్రి న్యూస్) ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ గారు చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమల్ల ప్రసాదరావు గారితో కలిసి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గారితో భేటీ అయ్యారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో కలెక్టర్ ను కలిసి చిత్తూరు నగర అభివృద్ధిపై చర్చించారు. ప్రధానంగా రహదారుల విస్తరణ, భూయజమానుల సమస్యల పరిష్కారం, పరిహారం, రహదారుల అభివృద్ధి పనుల వేగవంతంపై చర్చించారు. నీవా నది వరదల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. ప్రధానంగా నీవా నదిపై నిర్మించాల్సిన వంతెనలు, కల్వర్టర్లు, రీటైనింగ్ వాల్ సంబంధించి నిధుల సమీకరణ తదితర అంశాలపైనా మాట్లాడారు

# రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన కలెక్టర్,ఎమ్మెల్యే

చిత్తూరు అక్టోబర్ 16 ( గరుడ రాత్రి న్యూస్) నగరంలో హై రోడ్డులో జరుగుతున్న విస్తరణ పనులను కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. హైకోర్టు డౌన్ నుంచి సంతపేట లిల్లీ వంతెన వరకు రోడ్డును విస్తరణ, అభివృద్ధి పనులు రెండు నెలల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్డుకు ఇరువైపులా



పనులను పరిశీలించి చేపట్టాల్సిన పనులపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గాంధీ రోడ్డు, హై రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. రహదారులు విస్తరించి అభివృద్ధి చేస్తామన్నారు. రెండు నెలల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. భవిష్యత్ ట్రాఫిక్ అవసరాలు, కాలుష్య నియంత్రణలో భాగంగా రోడ్లను విస్తరించాల్సిన అవసరం ఉందని.. ఇందుకోసంభవనాలయజమానులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నామని, వారి సమస్యలపరిష్కరించుకుంటూ రోడ్ల అభివృద్ధిపై దృష్టి సారిస్తున్నామన్నారు. రోడ్ల విస్తరణ, అభివృద్ధిపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని. నగర అభివృద్ధికి అందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ.నగరంలో గాంధీ రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయని.. ఇందుకోసం స్థానిక ప్రజలు స్వచ్ఛందంగాసహకరిస్తున్నారన్నారు.స్థానిక ప్రజల సహకారంతో రోడ్లను అభివృద్ధి చేస్తామని చెప్పారు.భవిష్యత్తు అవసరాల దృష్ట్యా నగరంలోని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రోడ్లు అభివృద్ధి చెందితేనే నగరం అభివృద్ధి చెందుతుందన్నారు.

రోడ్ల విస్తరణకు సహకరిస్తున్న ప్రజలకు, జిల్లా కలెక్టర్కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజులు,ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కాణిపాకం వరసిద్ధిని సేవలో గోపాలపురం ఎమ్మెల్యే మాదిపాటి వెంకట్ రాజు



కాణిపాకం, అక్టోబర్ 16 ( గరుడదాద్రిన్యూస్)పశ్చిమగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మాదిపాటి వెంకట రాజు గురువారం కానిపాకం వరసిద్ధి వినాయక స్వామిని దర్శించుకున్నారు,వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు, తదితరులు ఉన్నారు.

# బ్రిడ్జి పనులు చేపట్టండి ఎంపీ ఎమ్మెల్యే కలెక్టర్కు వినతి



ఐరాల అక్టోబర్ 16 (గరుడదాత్రి న్యూస్) ఐరాల మండలంపొలకల సంతగేటు వద్ద వున్న వంక కు బ్రిడ్జీ నిర్మాణం లేక వంక అవతలవున్న గ్రామాల ప్రజలు వర్షం వస్తే ఇబ్బందులు పడుతున్నారు.కొన్ని సంవత్సరాలుగా సమస్య తీరలేదని. బ్రిడ్జి పనులకు నిధులు మంజూరు చేయాలని పూతలపట్టు మండలం ఈసీ పల్లి లో ఎల్పిజి ప్లాంట్ కు విచ్చేసిన ఎంపీ గగ్గమల్ల ప్రసాద్ రావుకి. ఎమ్మెల్యే మురళి మోహన్ కి. కలెక్టర్ సుమిత్ కుమార్ కి. పొలకల పంచాయతీ ఉప సర్పంచ్ బత్తల సురేంద్ర నాయుడుస వినతి పత్రం అందించాడు

# సులూరుపేటలో జిఎస్టి పై అవగాహన ర్యాలీ.

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట. అక్టోబర్.16( గరుడా ధాత్రి.)

సులూరుపేట లో ఆర్డీవో. అనిల్ కుమార్ ఆధ్వర్యంలో. సూపర్ జిఎస్టి. సూపర్ సేవింగ్స్. పై అవగాహన కార్యక్రమం. గురువారం. సులూరుపేట పట్టణంలోని. ఉన్నత పాఠశాల. గ్రౌండ్లో. వద్ద జరిగింది. ఈ కార్యక్రమంలో సులూరుపేట లోని. కార్ల. షోరూం సిబ్బంది.పాల్గొన్నారు అనంతరం. హై స్కూల్ గ్రౌండ్ నుండి. హెూలీ క్రాస్. సర్కిల్ వరకు. ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో. నూతన జీఎస్టీ. విధానంపై ప్రజలలో అవగాహన కలిగించడమే. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని. ఆర్డిఓ అనిల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో. డివిజనల్. జీఎస్టీ. సహాయక కమిషనర్. సువార్త. జీఎస్టీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నీవా నది పరివాహక ప్రాంతాల ప్రజల ఇబ్బందులు తొలగిస్తాం.

## రూ.175కోట్లతో వంతెనలు, రీటైనింగ్ వాల్పనులను ప్రారంభిస్తాం -చ-జిల్లా కలెక్టర్ సమిత్ కుమార్ -ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

చిత్తూరు అక్టోబర్ 17 ( గరుడ దాత్రి న్యూస్,)నీవా నదికి వరదలు వచ్చినాపరివాహక ప్రాంతాల ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా శాశ్వత పరిష్కారం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. బుధవారం కలెక్టర్ సుమిత్ కుమార్ తో కలిసి నగరంలోని నీవా నది పరివాహక ప్రాంతాలైన తోట పాలెం ఎటివార, దోభీ ఘాట్, వీరభద్ర కాలనీ, తేనబండ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. సంతపేట లిల్లీ బ్రిడ్జి దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించి స్థానిక ప్రజలతో మాట్లాడారు. నదికి అవతల ఉన్న కుటుంబాలతో మాట్లాడారు. సంతపేట విజయలక్ష్మి కాలనీ నుండి రోడ్డు సౌకర్యం కల్పించి, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్, ఎమ్మెల్యే.. మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అనంతరం వీరభద్ర కాలనీలో పర్యటించి స్థానికంగా దెబ్బతిన్న కల్వర్టరును పరిశీలించారు. అనంతరం తేనబండ కల్వర్టరును వరద నీటిలో దాటుకొని వెళ్లి పరిశీలించారు. స్థానిక ప్రజలు, విద్యార్థులతో మాట్లాడారు. నీవా నదిపై వంతెన నిర్మించాలని వారు కోరగా.. వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని, తాత్కాలిక చర్యల్లో భాగంగా తేనబండ నుంచి సంతపేట విజయలక్ష్మి కాలనీ వరకు ఉన్న రోడ్డును మరమ్మత్తులు చేసి బాగు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూజిల్లా వ్యాప్తంగా వర్షాలు బాగా కురవడంతో చెరువులను చాలా వరకు చెరువులు నిండిపోయి వాగులు పొంగుతున్నాయి. దీంతో లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు తలెత్తాయి. లిల్లీ బ్రిడ్జిని పరిశీలించాం. ప్రమాదకరంగా ఉంది. ఈ వంతెన స్థానంలో నూతన వంతెన నిర్మాణానికి గతంలోనే ప్రతిపాదనలు పంపించడం జరిగింది. ఈ ప్రతిపాదనలను మరోసారి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు.ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూగతంలో ఎప్పుడూ లేనంతగా నీవా నదికి వరదలు రావడంతో ఈ ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఈ పరిస్థితిని ముందే ఊహించి నదిలో జేసీబీ సాయంతో ముళ్లపొదలు, పూడిక తొలగించడం జరిగింది. దీంతో వరద ప్రభావం త్వరగా తగ్గింది. నీటిమట్టం పెరిగిన సమయంలోనే నగరపాలక అధికారులు, పార్టీ నాయకులు ఎప్పటికప్పుడు స్థానిక ప్రజలకు అందుబాటులో ఉండి నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా తొలగించడం ద్వారా కొన్ని గంటల్లోనే నీటి మట్టాన్ని తగ్గించి ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టాలు జరగకుండాసకాలంలో చర్యలు తీసుకున్నారు. నీవా నది పరివాహ ప్రాంతాల ప్రజల సమస్యలు శాశ్వతంగా పరిష్కరించాలనే ఉద్దేశంతో ఇదివరకే రూ.175 కోట్లతో వంతెనలు, కల్వర్టర్లు, రీటైనింగ్ వాల్ నిర్మాణానికిప్రతిపాదనలు ప్రభుత్వానికి, సీఎం గారి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ప్రస్తుతం ఈ ఫైలు ఆర్థిక శాఖ వద్ద పెండింగ్లో ఉందని.. ప్రస్తుతం స్థానికంగా నెలకొన్న పరిస్థితులను కలెక్టర్ ద్వారా మరోసారి నివేదిస్తామన్నారు. స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా శాశ్వత పరిష్కారం చేసే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.

**నిత్యాసర వస్తువుల పంపిణీ.**

నీవా నది వరదలతో ఇబ్బందులు పడ్డ వీరభద్ర కాలనీ ప్రజలకు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ నిత్యవసర సరుకులతో కూడిన బ్యాగును అందించారు. బియ్యం, పప్పులు, ఉప్పు, కూరగాయలు, దుప్పటితో కూడిన బ్యాగులను 500 కుటుంబాలకు అందించారు. కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజులు, వెంకటేష్ యాదవ్, పచ్చప్ప, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, క్లస్టర్ ఇంచార్జిలు, నగర, తెలుగు మహిళా కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.





# చిత్తూరుఇండియన్ ఆయిల్ ఎల్పీజీ బాట్లింగ్ ప్లాంట్‌ను వర్చువల్ ద్వారా ప్రారంభించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీ

### -వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించిన ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు. కలెక్టర్ సుమిత్ కుమార్. ఎమ్మెల్యే డాక్టర్ మురళీమోహన్

చిత్తూరు అక్టోబర్ 17 ( గరుడ దాత్రి న్యూస్)ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలంఈసీ పల్లెలో ఉన్నఇండియన్ ఆయిల్ ఎల్పీజీ బాట్లింగ్ ప్లాంట్‌ను వర్చువల్ ద్వారా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇండియన్ ఆయిల్ 60 టిఎమ్‌టిపిఎ ఎల్పిజి బాటిలింగ్ ప్లాంట్ ను కర్నూల్ లో ప్రారంభించారుఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్‌బీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుబీ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్. పాల్గొన్నారుసుమారు రూ. 200 కోట్ల రూపాయల విలువైన ఈ అత్యాధునిక చిత్తూరు బాట్లింగ్ ప్లాంట్ సంవత్సరానికి 60 వేల మెట్రిక్ టన్నుల బాట్లింగ్ సామర్థ్యాన్ని కలిగి ఉంది టీఎం టిపిఏ ఆంధ్రప్రదేశ్‌లోని నాలుగు జిల్లాలు, తమిళనాడులోని రెండు జిల్లాలు కర్ణాటకలోని ఒక జిల్లాలో విస్తరించి ఉన్న 80 మంది పంపిణీదారుల ద్వారా 7.2 లక్షలకు పైగా వినియోగదారులకు సేవలను అందిస్తుంది. ఈ ప్రాంతంలోని గృహాలు, హోటళ్ళు మరియు పరిశ్రమలకు ఎల్పీజీ సిలిండర్లను విశ్వసనీయంగా మరియు సకాలంలో సరఫరా చేయడంలో, ఇంధన లభ్యతను మరింత బలోపేతం చేయడంలోపరిశుభ్రమైన, పచ్చని భారతదేశం అనే ప్రభుత్వ దార్శనికతకు మద్దతు ఇవ్వడంలో ఈ ప్లాంట్ కీలక పాత్ర పోషిస్తుంది.చిత్తూరు బాట్లింగ్ప్లాంట్‌లో,ప్రారంభోత్సవ ప్రత్యక్ష ప్రసారంలో చిత్తూరు పార్లమెంటు సభ్యుడు దగ్గుమళ్ళ ప్రసాదరావు. పూతలపట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,ఇండియన్ ఆయిల్ (తెలంగాణ %ు% ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యాలయం) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ %ు% స్టేట్ హెడ్ పియూష్ మిట్టల్, వీక్షించారుసుమారు రూ. 200 కోట్ల రూపాయల విలువైన ఈ అత్యాధునిక చిత్తూరు బాట్లింగ్ ప్లాంట్ సంవత్సరానికి 60 వేల మెట్రిక్ టన్నుల బాట్లింగ్ సామర్థ్యాన్ని కలిగి ఉంది టీఎం టిపిఏ మరియు ఆంధ్రప్రదేశ్‌లోని నాలుగు జిల్లాలు, తమిళనాడులోని రెండు జిల్లాలు మరియు కర్ణాటకలోని ఒక జిల్లాలో విస్తరించి ఉన్న 80 మంది పంపిణీదారుల ద్వారా 7.2 లక్షలకు పైగా వినియోగదారులకు సేవలను అందిస్తుంది. ఈ ప్రాంతంలోని గృహాలు, హోటళ్ళు మరియు పరిశ్రమలకు ఎల్పీజీ సిలిండర్లను విశ్వసనీయంగా సకాలంలోసరఫరాచేయడంలోఇంధన లభ్యతను మరింత బలోపేతం చేయడంలో పరిశుభ్రమైన,పచ్చనిభారతదేశం అనే ప్రభుత్వ దార్శనికతకు మద్దతు ఇవ్వడంలో ఈ ప్లాంట్ కీలకపాత్రపోషిస్తుందిఈ ప్రాంతంలోని గృహాలు, హోటళ్ళు మరియు పరిశ్రమలకు ఎల్పీజీ సిలిండర్లను విశ్వసనీయంగా మరియు సకాలంలో సరఫరా చేయడంలో, ఇంధన లభ్యతను మరింత బలోపేతం చేయడంలో పరిశుభ్రమైన, పచ్చని భారతదేశం అనే ప్రభుత్వ దార్శనికతకు మద్దతు ఇవ్వడంలో ఈ ప్లాంట్ కీలక పాత్ర పోషిస్తుంది. ఈ సందర్భంగా ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు మాట్లాడుతూ చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలం ఈజీ పల్లెలో ఈ ప్లాంట్ పెట్టడం వల్ల నిరుద్యోగ సమస్యతో పాటు ప్రజలకు గ్యాస్ కొరత తగ్గిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఉప ముఖ్యమంత్రి





పవన్ కళ్యాణ్ కి ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎంఆర్ ముత్తు కుమార్ టీఏపీఎస్ఓ. సతీష్ వేమాకర్ జిఎం టీఏపీఎస్ఓ. చీఫ్ ప్లాంట్ మేనేజర్లు రామారావు.సతీష్ కుమార్. జనార్దన్ రావు. పూతలపట్టు టిడిపికి కన్వీనర్ దొరబాబు చౌదరి. టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్. నాయకులు బత్తల సురేంద్ర నాయుడు. పెద్దపాల్యం నాగరాజు. ఎల్పిజి ప్లాంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## షిరిడి సాయిబాబా ఆలయంలో విశేష పూజలు

చౌడేపల్లి అక్టోబర్ 16 గనుడధాత్రి న్యూస్



స్థానిక షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం విశేష పూజలు నిర్వహించారు ఆలయ ప్రధాన అర్చకుడు పృథ్వి నవీన్ ఆధ్వర్యంలో ఉదయాన్నే స్వామివారికి అలంకరణ గావించారు కాకడ హారతి స్వామి వారి భజనలు వంటివి ఘనంగా జరిగాయి బాబా నామస్మరణంతో ఆలయం మారుమోగింది విశేష సంఖ్యలో వచ్చిన భక్తులకు నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందించారు

## జిల్లా స్థాయి వాలీబాల్ జట్టుకు మేకల చిన్న పల్లి భావన



చౌడేపల్లి అక్టోబర్ 16 గరుడ దాత్రి న్యూస్

జిల్లా స్థాయి వాలీబాల్ జట్టుకు మండలంలోని శెట్టిపేట పంచాయతీ మేకల చిన్న పల్లి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని భావన ఎంపిక అయింది గురువారం పలమనేరులో జరిగిన డివిజన్ స్థాయి వాలీబాల్ చెట్టులో ఆడి అత్యుత్తమ ప్రదర్శన కనబరిచింది ఈ మేరకు చిత్తూరు జిల్లా సాయి జట్టుకు భావన ఎంపిక అయింది ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ ఉపాధ్యాయ బృందం విద్యార్థి భావనను ప్రశంసలతో ముంచెత్తారు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు నాగమణి కృష్ణ కృషిని కొనియాడారు

## పూతలపట్టు నియోజకవర్గం. హైకోర్టు ఆదేశాలను పాటించని అధికారులు.




బంగారుపాళ్యం గరుడ దాత్రి న్యూస్ అక్టోబర్ 16.

బంగారుపాళ్యం మండల పరిధిలోని తుంబకుప్పం గ్రామపంచాయతీలో ప్రధాన రహదారి ఆక్రమణలపై గత సంవత్సర కాలంగా గ్రామస్తులు పోరాడుతూ ఉన్నప్పటికీ న్యాయం జరగలేదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.ఎన్.జ్యోతినాథ్ ఆక్షేపించారు.ఈసందర్భంగా జ్యోతినాథ్ మాట్లాడుతూ రహదారి ఆక్రమణల కారణంగా గతంలో ఒక మహిళ ఆర్టీసీ చక్రాల కింద పడి మరణించినప్పటికీ అధికారుల్లో చలనం లేదని వాపోయారు.ఎంపీడీవో, తాసిల్దార్,ఆర్టీవో తదితర అధికారులు కూడా క్షేత్రస్థాయి పర్యటనలు జరిపి ఆక్రమణలు వాస్తవం అని నిర్ధారించి ఎండార్స్మెంట్ లు ఇవ్వడం జరిగిందని తెలిపారు.చివరకు హైకోర్టును ఆశ్రయించగా ఆక్రమణలను తొలగించాల్సిందిగా గత నెల 18వ తేదీ పంచాయతీరాజ్ అధికారులకు స్పష్టంగా ఆదేశించినప్పటికీ చలనం లేదని ఆరోపించారు. అధికారులలో స్పందన లేనట్లయితే చివరి మార్గంగా ఈనెల 20వ తేదీ సోమవారం నుంచి ఆమరణ నిరాహార దీక్షకు దిగనున్నట్లు తెలిపారు.

## తెలుగుదేశం పార్టీలోకి చేరిక

రామకుప్పం అక్టోబరు 17 గరుడ దాత్రి న్యూస్

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపడుతున్న ప్రజా సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు గురువారం పందాల మడుగు పంచాయతీ గొల్లపల్లి కావిలమడుగు గ్రామాలకు చెందిన పలువురు కుటుంబ సభ్యులతో కలిసి రెస్కో ఉపాధ్యక్షులు విశ్వనాథ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ కండవాలు కప్పుకొని పార్టీలో చేరారు



ముఖ్యంగా పార్టీలో చేరిన వారిలో టైలర్ రామ్మూర్తి శంకరప్ప రత్నమ్మ మురుగేష్ లు వారి కుటుంబ సభ్యులతో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు చంద్రశేఖర్ రెడ్డి గజేంద్ర పరుశురాం సంపత్ ఉమేష్ ఆనంద్ కుమార్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

## బయట కొడియం బేడులో హైవేపై రోడ్డు ప్రమాదం

### -బైకును ఢీకొన్న టిప్పర్ -నాగలాపురం మండల సర్వేయర్ సునీత మృతి

### -గ్రామ సర్వే దినేష్‌కు గాయాలు



నాగలాపురం మండలం బయటకొడియంబేడు వద్ద పుత్తూరు చెన్నై హైవేపై గురువారం సాయంత్రం 6:30 గంటలకు రోడ్డు ప్రమాదం జరిగింది. నాగలాపురం మండల సర్వేయర్ సునీత సురుటుపల్లి కి వెళ్లి అక్కడి గ్రామ సర్వేయర్ దినేష్ తో పాటు సర్వే పనులు పూర్తి చేసుకుని నాగలాపురంకు ద్విచక్ర వాహనంలో వెళుతున్నారు. వెనుక వైపు వస్తున్న టిప్పర్ ద్విచక్ర వాహనాన్ని వెనుక వైపు నుంచి ఢీకొంది. సునీత టిప్పర్ చక్రాల కింద పడడంతో సంఘటన స్థలంలో మృతి చెందింది. పిచ్చాటూరు గ్రామానికి చెందిన సురుటపల్లి గ్రామ సర్వే దినేష్ బైక్ నుండి పక్కవైపుకు పడడంతో గాయాలతో బయటపడ్డాడు. స్థానికులు నాగలాపురం పోలీసులకు సమాచారం చేరవేశారు. ట్రైనీ ఎస్ఐ ప్రసాద్, ఏఎస్ఐ షణ్ముగం సంఘటన స్థలానికి వెళ్లి సునీత మృతదేహాన్ని సత్య వేడు కమ్యూనిటీ వైద్యశాలకు తరలించారు.

## నూతన విజయ ట్రేడర్స్ క్రాకర్స్ షాపును ప్రారంభోత్సవంలో ... బొజ్జల రిషితా రెడ్డి,

శ్రీకాళహస్తి అక్టోబర్ 16 (గరుడ దాత్రీ న్యూస్): శ్రీకాళహస్తి నియోజకవర్గం ఊరందూరు సమీపంలో నూతన విజయ ట్రేడర్స్ క్రాకెర్స్ షాప్ ప్రారంభోత్సవం లో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి రిషితా రెడ్డి పాల్గొని, షాప్ ను రిబ్బన్ కట్ చేసి,ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో వారితోపాటు నాయకులు, మహిళలు,షాపు యాజమాన్యాలు తదితరులు పాల్గొన్నారు.



## పీఎంకు వీడ్కోలు పలికిన ఎమ్మెల్యే ఆరణి



తిరుపతి

కర్నూలు జిల్లాలో గురువారం జరిగిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటనలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పాల్గొన్నారు. జనసేన పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు ప్రధానమంత్రి పర్యటనలో భాగస్వాములైయ్యారు. ఇందులో భాగంగా కర్నూలు హెలిపాడ్ వద్ద ప్రధాని మోదీకి తిరుగు ప్రయాణం లో జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో కలిసి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు వీడ్కోలు పలికారు. అనంతరం తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అమరావతికి బయలుదేరడంతో ఆయనకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు వీడ్కోలు పలికారు.

# పుంగనూరులో విజయవంతంగా సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం

## -కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పుంగనూరు నియోజకవర్గ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి

పుంగనూరు గరుడదాత్రి ప్రతినిధి గురువారం 16

పుంగనూరులో కూటమి ప్రభుత్వం జీఎస్టీ ద్వారా ప్రజలకు నిత్యవసర సరుకులు భారీ ఎత్తున ధరలు తగ్గించడం అందరికీ తెలిసిన విషయమే గురువారం పుంగనూరులో కూటమి ప్రభుత్వం నాయకుల ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేల్స్ కార్యక్రమాన్ని పట్టణంలోని ముడప్ప సర్కిల్ నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి పాల్గొన్నారు సందర్భంగా ఆయనకు కూటమి ప్రభుత్వం నాయకులు ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా పలు దుకాణాలను సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ విషయంపై ఆరా తీశారు ,సందర్భంగా చల్లా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రాలే కాక మన భారతదేశం అంతా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో జీఎస్టీ ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రజలకు మరియు మధ్యతరగతి కుటుంబాలకు మేలు జరిగే విధంగా జీఎస్టీ ద్వారా నిత్యవసర వస్తువులను భారీగా తగ్గించి వారికి ఊరట కలిగించడం జరిగిందన్నారు ,మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ గారు రాష్ట్ర బిజెపి నాయకత్వం లో రాష్ట్ర అభివృద్ధి జరుగుతున్నదని ఎన్నికల హామీలు సూపర్ సిక్స్ పథకాలను ఇప్పటికే విజయవంతంగా ప్రజలకు అందించడం జరిగిందన్నారు , ఇది ఓర్వలేక వైఎస్ఆర్



పార్టీ నాయకుడు జగన్మోహన్ రెడ్డి మరియు వారి నాయకులు కూటమి ప్రభుత్వం పైన బురద చల్లుతూ వారికి కడుపు ఉబ్బి పోయే విధంగా ఆరోపణ చేస్తున్నారని , ఎద్దేవా చేశారు ,గత వైయస్సార్ ప్రభుత్వంలో కల్తీ మద్యం ప్రజలకు అందించి ఎప్పుడూ లేనివిధంగా ప్రపంచంలోనే లేనివిధంగా ఆంధ్ర రాష్ట్రంలో వారి ప్రభుత్వంలో వారు తయారు చేసిన నకిలీ మద్యం సేవించి ప్రజలు పెద్ద ఎత్తున మృతిచెందిన విషయం మర్చిపోయి సిగ్గు లేకుండా సోషల్ మీడియా ద్వారా ఆరోపణ చేస్తున్నారు , ఆంధ్ర రాష్ట్రంలో గత వైయస్సార్ నాయకుడు మోసపూరితముతో తెలుగుదేశం పార్టీతో దోస్తీ కట్టి తంబళ్లపల్లి నియోజకవర్గానికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా స్థానం సంపాదించుకుని ప్రస్తుతం కల్తీ సారా చేయించి తెలుగుదేశం పార్టీకి మచ్చ తెచ్చిన మోసగాడిని గుర్తించి పార్టీ నుండి



శాశ్వతంగా తొలగించడం జరిగిందని ఆ ఒక్క విషయాన్ని పట్టుకొని వైయస్సార్ పార్టీకి చెందిన దుష్టశక్తులు కూటమి ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని ఇలాంటి మోసాలను తిప్పి కొట్టడం జరుగుతుందన్నారు ,మోసపూరితమైన ఎత్తుల పట్ల విచారణ చేపట్టి వారిపై కఠిన చర్యలు చేపట్టడానికి. ఆదేశాలు ఇచ్చిన ఘనత మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి దక్కిందన్నారు ,అదేవిధంగా రాష్ట్రంలో కల్తీ సారా పై ఎంతటి వారైనా ఉపేక్షించే పరిస్థితి లేదని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు,

ఈ కల్తీ సారా కనిపెట్టడానికి నూతనంగా యాప్ తయారు చేయడం జరిగిందన్నారు అలాంటి వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో పుంగనూరు పట్టణ అభివృద్ధి కమిటీ నాయకులు సివిరెడ్డి శ్రీకాంత్



సయ్యద్ సుహేల్ భాష మండల అధ్యక్షుడు మాధవరెడ్డి జిల్లా సంస్కృతి శాఖ ప్రధాన కార్యదర్శి దుద్యాల అప్పి రెడ్డి యాదవ్ మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి పుంగునూరు తాసిల్దార్ రాము , పుంగనూరు రెవిన్ ఇన్స్పెక్టర్ పని కుమార్ , చల్లా రామచంద్రారెడ్డి పిఎ గోవర్ధన , మున్సిపల్ సిబ్బంది శ్రీకాంత్ , నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బాలినేని కవిత ,ముస్లిం మైనార్టీ నాయకుడు మునీర్ భాష సీనియర్ నాయకుడు వెంకటరెడ్డి మాజీ ఎంపీటీసీలు గంగప్ప వెంకటరమణ , జనసేన పార్టీ నాయకులు పగడాల రమణ , విరూపాక్షి , బిజెపి నాయకులు నానబాల లక్ష్మణ్ కుమార్ , రాజు , రాజారెడ్డి ,మరియు కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# సూరయ్య గారి పల్లి పాఠశాల నిధులు ఇతర పాఠశాలలకు బదిలీ చేశారు

## -వైస్ ఎంపీపీ ప్రభాకర

సోమల, అక్టోబర్ 16( గరుడ ధాత్రి న్యూస్ ):

గత ప్రభుత్వం సూరయ్యగారి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 12 లక్షల రూపాయలు మంజూరు చేయగా అక్కడ భవనాలను అధికారులు పూర్తి చేయకుండా ఇతర పాఠశాలలకు నిధులను బదిలీ చేశారని వైస్ ఎంపీపీ ప్రభాకర అన్నారు. సూరయ్య గారి జడ్పీ ఉన్నత పాఠశాలలో అసంపూర్ణంగా ఉన్న భవనాలను ఎప్పుడు పూర్తి చేస్తారని విద్యాశాఖ అధికారిని ప్రశ్నించారు. అందుకు మండల విద్యాశాఖ అధికారి సమాధానం తెలుపుతూ నిధులు పక్క పాఠశాలలకు బదిలీ కావడం వాస్తవమేనని మన పాఠశాల మన ప్రభుత్వము కింద అసంపూర్ణంగా ఉన్న పాఠశాల భవనాలకు నిధులు మంజూరు కావడానికి ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు పంపుతామని విద్యాశాఖ అధికారి తెలిపారు. అధికారులు ప్రజా ప్రతినిధులు సి పి ఆర్ కార్యక్రమం పై అవగాహన కలిగి ఉండాలని సోమల పీహెచ్సీ సిహెచ్ఓ అమర్నాథ్ తెలిపారు. ప్రతి తల్లి తన బిడ్డను నవమాసాలు మోస్తుందని గుర్తు చేసుకోవడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని ప్రతి పీహెచ్సీలోనా నిర్వహించడం జరుగుతున్నదని ఆరోగ్య విస్తరణాధికారుల సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్ వి ఉదయ భాస్కర్ అన్నారు. అలాగే జిల్లాలోని పెద్ద ఉప్పరపల్లి పిహెచ్సిని మార్గదర్శకంగా తీసుకునే విధంగా ప్రజలకు సేవలు అందించాలనే తపనతో ఉన్నానని, తమ పిహెచ్సి కి సిబ్బంది కొరత ఉన్నదని, ఇద్దరూ స్టాఫ్ నర్సులు పీహెచ్సీకి ఏర్పాటు చేస్తే జిల్లాలోనే పెద్ద ఉప్పరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మొదటి స్థానంలో ఉంచుతానని అన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ అధికారులు కనీసం మౌలిక వసతులు కూడా ప్రజలకు కల్పించలేని స్థితిలో ఉన్నారని, విలేకరులు పేపర్లలో చేసే అంతవరకు అధికారులు ఏమాత్రం స్పందించడం లేదని ఎంపీపీ అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయించుకుని వస్తానని వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ శ్రీనివాస నాయుడు తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు పార్టీలకు అతీతంగా ప్రజలకు సేవలు అందించాలని కోరారు. సోమల ఆంజనేయస్వామి గుడి ప్రక్కన ఉన్న స్థలంలో డిగ్రీ కళాశాల మంజూరు చేసుకుని వస్తానని, సోమల నుండి పెద్ద పరిపాల వరకు రోడ్డు, కురిసిన వర్షాల కారణంగా తెగిపోయిన చెరువుల కట్టల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసుకుని వస్తానని అన్నారు . పిఎం ఈ వై కింద 2340 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని అందులో 1420 ఇండ్లు పూర్తి అయ్యాయని, మిగిలినవి పూర్తి కావాల్సి ఉందని గృహ నిర్మాణ శాఖ అధికారులు తెలిపారు. పెద్ద ఉప్పరపల్లి నుండి బసపల్లి పేటూరు తదితర ప్రాంతాలకు పోవడానికి ఏరు తెగిపోవడంతో విద్యార్థుల, ప్రజల రాకపోకలు నిలిచిపోయాయని శాశ్వతంగా మరమ్మతులు చేయించాలని వైస్ ఎంపీపీ కోరారు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపుతామని నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. అంగన్వాడీలకు ఎక్కడెక్కడ కావలసిన బిల్డింగు , విద్యుత్ , నీరు, టాయిలెట్ లను గుర్తించి ఏఈలకు తెలియజేశామని అంగన్వాడి సూపర్వైజర్ తెలిపారు. ట్రాన్స్కో ఎఇ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కురుస్తున్న వర్షాల కారణంగా విద్యుత్ పోల్స్ వద్దకు పిల్లలను దూరంగా ఉంచాలని, పశువులను విద్యుత్ ఫోల్లకు కట్ట వేయరాదని తెలిపారు. పగటిపూట వీధి దీపాలు వెలుగుతున్నాయని తద్వారా మీకు బిల్లు లాస్ మాకు పవర్ లాస్ అన్నారు. ప్రతి గ్రామంలోనూ మూడు ఫేసులు కరెంటు ఇవ్వడానికి విద్యుత్ లైన్లు



ఏర్పాటు చేస్తున్నామన్నారు. పశువైద్యాధికారి చందన ప్రియ మాట్లాడుతూ గత నెల 18వ తేదీ నుండి ఈనెల 16వ తేదీ వరకు పశువులకు గాలికుంటు వ్యాధికి టీకాలు వేయడం జరిగిందన్నారు. చనిపోయిన కోళ్లను ఎక్కడపడితే అక్కడ వేయకుండా వాటిని భూమిలో గొయ్యితిసి వాటిలో చనిపోయిన కోళ్లను వేసి మట్టితో కప్పిపెట్టే తదుపరి సున్నం చల్లాలన్నారు. చాకుడు కోళ్లకు కూడా వ్యాక్సిన్లు ఇంటి వద్దకు వెళ్లి వేస్తున్నామన్నారు. ఏపీఎం శివకుమార్ మాట్లాడుతూ ఇప్పటివరకు 150 సంఘాలకు 20 కోట్ల రూపాయల రుణాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. కొరవేను చేపల పెంపకానికి 50 శాతం సబ్సిడీ పైన రుణాలు మంజూరు చేస్తారని కావలసిన రైతులు తమను సంప్రదించాలని అన్నారు. ఇరికిపెంట, సోమల హరిజనవాడ ప్రజలకు స్మశాన వాటికకు ప్రభుత్వ స్థలాన్ని చూపిస్తామని తమకు పట్టా ఇవ్వాలని ఎంపీటీసీ హరినాథ్ కోరారు. ఏపీవో షౌకత్ హలీ మాట్లాడుతూ మండలంలో 10048 ఉపాధి హామీ కూలీలు ఉన్నారని, 9 వేల 13 మందికి ఈ కేవైసీ చేశామని మిగిలిన వాళ్లకు కూడా ఈ కేవైసీ చేయాల్సి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీవిఎస్వి ప్రసాద్, వైస్ ఎంపీపీ లు ప్రభాకర, సయ్యద్ బాషా, కో ఆప్షన్ నెంబర్ మస్తాన్ భాష, వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్, ఆర్ఐ సుబుక్తుల, సర్పంచులు , పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు , అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేటు పరం చేయడం ఎంతవరకు సమంజసం...

### -నియోజకవర్గ ఇన్చార్జ్ కృపా లక్ష్మి



ఎస్ ఆర్ పురం న్యూస్... ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేటు పరం చేయడం ఎంతవరకు సమంజసం అని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కృపా లక్ష్మి అన్నారు గురువారం ఎస్ఆర్ పురం మండలం ముద్ది కుప్పం గ్రామంలో మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి ప్రభుత్వం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ కృపా లక్ష్మి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమిధం అందరూ కలిసికట్టుగా కోటి సంతకాల సేకరణ స్వచ్ఛందంగా సేకరించి గవర్నర్ కు పంపిద్దాం అని తెలియజేశారు అనంతరం టిడిపి ఎమ్మెల్యే డాక్టర్ థామస్ నాపై అనుచిత వాక్యాలు చేయడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్న.. నా పైన లేనిపోని ఆరోపణలు చేసిన ఎమ్మెల్యే డాక్టర్ థామస్ పైన నేను ఎస్సీ కమిషన్ కు ఫిర్యాదు చేస్తాను చట్టపరంగా ముందుకెళ్తానని కృపా లక్ష్మి విలేకరుల సమావేశంలో తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు గురువారెడ్డి మండల అధ్యక్షుడు మణి ,వైసిపి నాయకులు జనార్ధన్ భూపతి రెడ్డి,హరిప్రసాద్ రెడ్డి ఎంపీటీసీ సిద్దయ్య, మణీ, రఘు,వాసు సుబ్బారెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జీఎస్టీ ఫలాలు అందివ్వకుంటే కఠిన చర్యలు తప్పవు...

## -ఆర్టీవో దామోదర్ నాయుడు,



శ్రీకాళహస్తి అక్టోబర్ 16 (గరుడ దాత్రీ న్యూస్): సూపర్ జీఎస్టీ 2.0 ఫలాలు ప్రజల దరిచేరనీయకుంటే కఠిన చర్యలు తప్పవని ఆర్టీవో దామోదర్ నాయుడు, జీఎస్టీ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ చిన్నారెడ్డి సంయుక్తంగా హెచ్చరించారు. స్థానిక శరవణ ఆటోమొబైల్స్ కార్యాలయంలో గురువారం శ్రీకాళహస్తిలోని ఆటోమొబైల్స్ డీలర్స్ కు సూపర్ జీఎస్టీ-2.0పై అవగాహన సదస్సును నిర్వహించారు. కేంద్రం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణల కారణంగా దేశ ప్రజలపై రూ.2 లక్షల కోట్ల మేర వస్తు, సేవా పన్ను మినహాయింపు దక్కుతుందన్నారు. మోటారు వాహనాల రంగంలో జీఎస్టీ 28 నుంచి 18 శాతానికి తగ్గిందనీ, తద్వారా వాహనాల కొనుగోళ్లు ఊపందుకోనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఆటోమొబైల్స్ డీలర్స్ దుకాణాల వద్ద తగ్గిన జీఎస్టీ వివరాల ధరల పట్టికను ఉంచాలని ఆదేశించారు. పాత ధరలనే అమలు చేస్తే జరిమానాతో పాటు క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. వాహనం కొనుగోలు చేసిన రోజునే తాత్కాలిక రిజిస్ట్రేషన్ జరగాలనీ, హెల్మెట్ కూడా విక్రయించాలనీ, ఆ నిబంధనలు పాటించని వారి డీలర్షిప్ ను రద్దు చేస్తామని ఎంవీఐ దామోదర్ నాయుడు హెచ్చరించారు. కార్యక్రమంలో ఆటోమొబైల్స్ డీలర్స్ ప్రసాద్ రెడ్డి, మురళీ కృష్ణారెడ్డి, హీరో షోరూం మేనేజర్ వేణుగోపాల్ రెడ్డి, రమణయ్య , వివిధ షోరూంల నిర్వాహకులు, వాహన వినియోగదారులు,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రపంచ ఆహార దినోత్సవం

పలమనేరు అక్టోబర్ 16 ( గరుడ ధాత్రి న్యూస్ ) :

పలమనేరు పట్టణంలోని, గాంధీ నగర్ అంగన్వాడి సెంటర్ నందు ప్రపంచ ఆహార దినోత్సవ సందర్భంగా, పలమనేరు సామాజిక సేవ కార్యకర్త పి మధు మోహన్ రావు మరియు యోగా గురువు నందగోపాల్ ఆహార విశిష్టత, పౌష్టికాహార విలువలు గురించి ఆహార భద్రత గురించి, మంచి విటమిన్లు గల ఫుడ్ గురించి తెలియజేశారు సేంద్రియ పద్ధతిలో వ్యవసాయ విశిష్టత గురించి తెలియజేశారు. చిరుధాన్యాలు తీసుకోవడం వలన కలిగే ఉపయోగాలు, ఆకుకూరలు, అధిక పోషకాలు కలిగిన జింకు సల్ఫర్ ఐరన్ క్యాల్షియం వాటి ప్రాముఖ్యత గురించి వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు టీచర్లు మరియు ఆయాలు ఐసిడిఎస్ కార్యాలయం సూపర్వైజర్ నజ్మా, శాంతి, అనసూయ, లత,అబిదా, మహేశ్వరి మరియు సామాజిక సేవా కార్యకర్త మధుమోహన్రావు యోగ గురువు నందగోపాల్ తదితరులు పాల్గొన్నారు.




## నగిరి శాసనసభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన బోర్డు నెంబరు.

నగరి అక్టోబర్ 16(గరుడ దాత్రి)

చిత్తూరు జిల్లా నగరి మున్సిపాలిటీ నగరి పురప్రజల గ్రామ దేవత నేత్ర ప్రదాత, దివ్య క్షేత్రమైన శ్రీ దేశమ్మ దేవస్థానం నూతన బోర్డు చైర్మన్ మరియు సభ్యులు ప్రమాణ స్వీకారం అనంతరం మొట్ట మొదటగా శాసనసభ్యులు గాలి భాను ప్రకాష్ ని కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శాసనసభ్యులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేసి, ఆలయ పురోభివృద్ధికి ప్రభుత్వం నుండి కావలసినటువంటి చేయవలసినటువంటి పనులు పై ప్రత్యేకంగా నిధులు సమకూర్చి మరియు భక్తుల సౌకర్యార్థం ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఆలయ కమిటీ సభ్యులు ఐక్యమత్యంతో ఆలయ అభివృద్ధికి చాలా కృషి చేయాల్సిన బాధ్యత మీ పైన ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కె.ఆర్.మనీ మరియు సభ్యులు పాల్గొన్నారు.



# ప్రతి కుటుంబానికి ప్రయోజనం చేకూర్చే సంస్కరణ సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్..

## -పూతలపట్టు శాసనసభ్యులు డా.కలికిరి మురళీమోహన్..







పూతలపట్టు అక్టోబర్ 16 (గరుడ ధాత్రి న్యూస్) కేంద్ర ప్రభుత్వం దీపావళి కానుకగా ప్రకటించిన "జీఎస్టీ 2.0" తో ప్రతి కుటుంబానికి ప్రయోజనం చేకూర్చేల మార్పులను తీసుకురానుందని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ పేర్కొన్నారు. గురువారం ఉదయం పూతలపట్టు మండల కేంద్రంలో రవాణా శాఖ అధికారులు ఎం.వి.ఐ ఇన్స్పెక్టర్ శివ కుమార్, ఏ ఎం వి ఐ ఇన్స్పెక్టర్ హిమ శేఖర్ ల ఆధ్వర్యంలో మోటారు వాహనాల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ ముఖ్య అతిధిగా హాజరై ర్యాలీలో పాల్గొన్నారు. అంతకముందు కూటమి నాయకులతో కలిసి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం మండల కేంద్రంలోని వాణిజ్య సముదాల వద్దకు వెళ్ళి కొనుగోలు చేస్తున్న ప్రజలకు జీఎస్టీ తగ్గింపు ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించి కరపత్రాలను పంచి పెట్టారు. ఈ ర్యాలీలో రైతులు, చిన్న వ్యాపారులు, మార్కెట్ యార్డులు వాహన డ్రైవర్లు, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ... సూపర్ జీఎస్టీ 2.0తో సామాన్య ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని ఆయన అన్నారు. గత 15 రోజులుగా పూతలపట్టు నియోజకవర్గ వ్యాప్తంగా కరపత్రాలు, బహిరంగ సభలు, ర్యాలీలు, చర్చల ద్వారా సూపర్ జీఎస్టీ వల్ల కలిగే ప్రయోజనాలపై విస్తృత ప్రచారం చేస్తున్నట్లు తెలియజేశారు. సూపర్ జీఎస్టీ అనేది సాధారణ ప్రజల జీవన ప్రమాణాలను పెంచే సంస్కరణ అని, రైతు ఉత్పత్తులు, చిన్న వ్యాపార రవాణా వాహనాలకు దీని వల్ల నేరుగా లాభం చేకూరుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల కోసం తీసుకున్న ఈ నిర్ణయం ప్రజల గౌరవాన్ని నిలబెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కుమారి. కన్వీనర్ దొరబాబు చౌదరి. మాజీ కన్వీనర్ చంద్రమౌళి. సిబ్బంది రాజేష్, నాగరాజ్, ఎంపీడీవో నాగరాజు, ఈవోపీఆర్డి శ్రీనివాసులు, నాయకులు గుంటూరు మురళి నాయుడు, గౌడుగు చింత దాము, చిరంజీవి నాయుడు, ఏకాంబరం, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ విగ్రహానికి నిప్పు కేసులో.. టిడిపి నేతలపై నింద మోపే కుట్ర !

**- టిడిపి అధికార ప్రతినిధి సుధాకర్ ఆరోపణ**

వెదురుకుప్పం, అక్టోబర్ 16:

చిత్తూరు జిల్లా, దేవళంపేటలో అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన కేసులో టిడిపి నేతలను ఇరికించేందుకు వెదురుకుప్పం పోలీసులు వికృతంగా ప్రవర్తించారని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి ఆరోపించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ముగ్గురు కానిస్టేబుళ్లు అరుణ్ అనే యువకున్ని అదుపులోకి తీసుకుని తప్పుడు సాక్ష్యం చెప్పించే ప్రయత్నం చేశారని చెప్పారు. పోలీసులు మాజీ డిప్యూటీ స్పీకర్ నారాయణ స్వామి, వైసిపి నుంచి టిడిపిలో చేరిన కోవర్టులతో చేతులు కలిపి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడ్డారని ఆరోపించారు.సోమవారం రాత్రి తిరుపతిలో నివాసం ఉన్న దేవళంపేట యువకుడు అరుణ్ ను వెదురుకుప్పం పోలీసులు అదుపులోకి తీసుకొని తీవ్రంగా కొట్టి తప్పుడు సాక్ష్యం చెప్పించే ప్రయత్నం చేశారని చెప్పారు. టిడిపి నేతలు కిషన్ చంద్ , సతీష్ నాయుడు ప్రేరణతో తాగి అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టినట్టు చెప్పాలని బెదిరించారు. కాళ్లకు గొలుసులు వేసి,కిటికీలకు బంధించి చితక వాడారని అన్నారు. అలాగే కింద పడుకోబెట్టి వీపుపై కర్రతో తీవ్రంగా కొట్టారని చెప్పారు. కుటుంబ సభ్యుల ప్రమేయంతో బుధవారం పోలీసులు వదిలిపెట్టారని చెప్పారు. గురువారం ఆయువకుడు తిరుపతి రుయా ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నారని తెలిపారు. ఈ కుట్ర వెనక మాజీ డిప్యూటీ సీఎం నారాయణ, వైసిపి నుంచి టిడిపిలో చేరిన కోవర్టుల హస్తం ఉందని ఆరోపించారు. పోలీసులు 10 లక్షలు తీసుకుని ఈ దారుణానికి వడివికట్టారని ప్రజలు అంటున్నారని చెప్పారు. ఉన్నతాధికారులు నేరానికి పాల్పడిన పోలీసులపై కేసు పెట్టి కుట్ర వెనక ఎవరు ఉన్నారో వివరాలు రాబట్టాలని సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.



– డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి
టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి
సెల్: 9440584400

# పల్లి కొండేశ్వర స్వామి ఆలయ ఈవో ఎప్పుడు విధులకు వస్తారో ఎప్పుడు వెళ్తారో తెలియని పరిస్థితి

నాగలాపురం గరుడా శ్రీ...... ఆంధ్ర తమిళనాడు సరిహద్దు అయిన నాగలాపురం మండలం సురుటపల్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ పల్లి కొండేశ్వర స్వామి ఆలయం ఉంది ఈ ఆలయానికి వివిధ ప్రాంతాల నుండి వందలాదిమంది భక్తులు వస్తూ ఉంటున్నారు ఈ ఆలయాన్ని పర్యవేక్షణ చేయాల్సిన ఆలయ ఈవో ఆలయానికి ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తారో తెలియని పరిస్థితి ఉంది ఈ ఆలయ ఈవో స్థానికరాలు కావడంతో ఈమె ఇష్టానుసారంగా ఆలయానికి రావడం వెళ్లడం జరుగుతుంది ఒక సమయం పాటించడం లేదు కానీ ఏమి విధులకు సక్రమంగా రాకపోయినా విధులకు సక్రమంగా వచ్చి బయోమెట్రిక్ ద్వారా పనిచేసే కింద స్థాయి సిబ్బందులను మాత్రం వేధించడం తప్పడం లేదు అంతేకాకుండా చిన్న స్థాయి ఉద్యోగులను ఏదైనా అడిగితే ఇందుకు ఈవో బెదిరింపుకు పాల్పడుతున్నారు అదేవిధంగా ఆమెకు తెలిసిన వాళ్ళు వారి కుటుంబ సభ్యులకు తెలిసిన వాళ్ళు ఎంతమందైనా దర్శనానికి తీసుకెళ్లొచ్చు దానికి ఎలాంటి ఆంక్షలుండవు అది వేరే ఎవరైనా దర్శనానికి వెళితే మీరు ఎవరు ఎందుకు వచ్చారు ఎవరు అనుమతి తీసుకున్నారని ప్రశ్నించడం జరుగుతుంది అంతేకాదు ఈ ఆలయంలో కింద స్థాయి ఉద్యోగుల పై కూడా ఆమె కులవ్యక్షత చూపడం జరుగుతుంది ఈ ఆలయంలో ఇప్పటికీ దాదాపు కోటి రూపాయలు ఆదాయం దాటింది ఇంత ఆదాయం దాటిన ఆలయానికి గ్రేడ్ వన్ ఈవోగా ఉండాలి కానీ ఈమె గ్రేట్ త్రీ ఈవో కావడం మరియు గత ఆరు సంవత్సరాలుగా రామగిరి గ్రూప్ టెంపుల్ ఈవో గా పనిచేయడం జరుగుతూ వస్తుంది అంతేకాదు ఆలయానికి వచ్చే ఆదాయాన్ని కూడా తప్పుడు లెక్కలతో పక్కదారి పట్టించడం జరుగుతోంది ఈ ఆలయంలో ఈవో ఇంట్లో ఉంటే వారి సిబ్బంది మాత్రం ఇక్కడ అన్ని తానే అని చూసుకుంటున్నారు అదేవిధంగా ఈ ఆలయంలో ఏళ్ల తరబడి సిబ్బందులు పనిచేయడం వల్ల వారు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ వారు చెప్పిందే వేదవాక్యంగా జరుగుతూ ఉంది ఈ ఆలయంలో పనిచేసే సీనియర్ సిబ్బందులు వాళ్లకి అనుకూలమైన వారు వాళ్ళకి తెలిసిన వారు ఆలయా దర్శనానికి వస్తే పూలమాలు ఆలయ కండువాలు వేసి ఆర్భాటాలతో సన్మానం చేస్తున్నారు అదే ఆలయ అభివృద్ధికి సహకరించిన దాతలు వస్తే చూచి చూడకుండా మొహం చాటేస్తున్నారు లి అంతా మనమే దోచుకుందాంలి పల్లి కొండేశ్వర స్వామి ఆలయం, ఆంధ్ర తమిళనాడు సరిహద్దులో ఉన్న ఈ ఆలయానికి ఆంధ్ర తమిళనాడు కర్ణాటక ప్రాంతాల నుండి ఎంతోమంది భక్తులు వస్తున్నారు కానీ ఈ ఆలయం ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖకు సంబంధించిన ఆలయం కావడం విశేషం ఈ ఆలయంలో తెలుగు అర్చకులు కరువయ్యారు ఎందుకంటే ఈ ఆలయంలో ఉన్న అర్చకులంతా ఒకే సామాజిక వర్గం ఒకే బంధుత్వానికి సంబంధించిన వారు కావడం వల్ల ఇతరుల అర్చకులు వస్తే వారు వారిని వేదించి బెదిరించి ఆల య ఈవోకు తప్పుడు ఫిర్యాదులు చేసి బయటకు పంపిస్తున్నారు ఎందుకంటే ఇక్కడే ఒకే సామాజిక వర్గం ఒకే కుటుంబం కావడం వల్ల వారందరూ ఒకే ఏకతాటిపై తెలుగు అర్చకులపై కక్ష సాధింపులు చర్యలకు పాల్పడుతున్నారు వీటికి ఆలయ ఈవో ఆలయ సిబ్బంది లు కూడా సహకరిస్తున్నారు ఈ ఆలయానికి తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ నుండి వచ్చే భక్తులు తమిళ భాష తెలియక తైతక్కలాడిపోతున్నారు వీటిని అన్నింటి చూస్తే ఆలయంలో ఉన్న అర్చకులు అందరూ వారి వృత్తిలో ఏకంగా నిలబడి ఆలయాన్ని దోచుకుంటున్నారు ఆలయ ఉండి లో పడాల్సిన డబ్బులు అన్ని కూడా ఆలయ అర్చకులతట్టకు నిండిపోతుంది ఉదయం నుంచి రాత్రి వరకు ఒక్కొక్క



అర్చకులు సుమారు 5000 లేకుండా ఇంటికి వెళ్లడం లేదు ఈ తట్ట కలెక్షన్ కాకుండా వీళ్లకు ఆలయంలో జీతాలు కూడా ఇవ్వడం జరుగుతోంది ఈ తట్ట కలెక్షన్ లో వచ్చే డబ్బులు కూడా ఆలయ అధికారికి సిబ్బందులకు కూడా వాటా ఉన్నట్లు సమాచారం కాబట్టి దీనిపై దేవదాయ శాఖ ఉన్నత అధికారులు స్పందించి ఆలయంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టి స్థానికురాలైన ఈవోను మరియు దీర్ఘకాలికంగా విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని బదిలీ చేసి ఒకే కుటుంబ సభ్యులతో నడుస్తున్న ఆలయ అర్చకుల విధానాన్ని అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు మరియు భక్తులు డిమాండ్ చేస్తున్నారు

# రైతుల కష్టాలు గుర్తించే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

## -టిడిపి సీనియర్ లీడర్ మోతుకూరి సోమశేఖర్ నాయుడు

ఐరాల, అక్టోబర్ 16 (గరుడ ధాత్రి న్యూస్) ఐరాల మండలం,మామిడి రైతులకు ఊరట లభించేలా ప్రభుత్వం నాలుగు రూపాయల సబ్సిడీ అందజేసి వారి ఖాతాలోకి జమ చేసిన నగదు అందుకుని చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజక వర్గ మామిడి రైతులు చాలా సంతోషంగా ఉన్నారు.ఇంతకు మునుపు కూడా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడే సబ్సిడీ అందజేశారు,మళ్ళీ ఇప్పుడు కూడా కష్టాల్లో ఉన్న మామిడి రైతులను ఆదుకున్న చరిత్ర కేవలం కూటమి ప్రభుత్వం దే అని పూతలపట్టు నియోజక వర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మోతుకూరి సోమశేఖర్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు.



# పలు అభివృద్ధి పనులకు. ఎమ్మెల్యే శంకుస్థాపన.

సులూరుపేట గరుడ ఆంధ్ర ప్రదేశ్. 16 అక్టోబర్ సులూరుపేట. పురపాలక సంఘం పరిధిలో. పలు అభివృద్ధి పనులు. చేయడం కోసం. చేయడం కోసం గురువారం. ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ. చేతులు మీదుగా. శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో. భాగంగా ముందుగా. బస్టాండ్ సెంటర్ లోనే. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి. అనంతరం. జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.2 కోట్ల రూపాయలతో. డ్రైన్లో రోడ్లో నిర్మాణం కోసం ఏర్పాటుచేసిన. శిలాఫలకమును ఎమ్మెల్యే విజయశ్రీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో. వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఆకుతోట రమేష్ ఎఫ్ ఎస్ సి ఎస్ చైర్మన్. ఏజీ కిషోర్. టిడిపి నేతలు. తిరువూరు సుధాకర్ రెడ్డి. పచ్చవ మాధవ నాయుడు అలవాలా శ్రీనివాసులు . అలీ భాయ్ తదితరులు పాల్గొన్నారు. .

# ప్రపంచం మెచ్చేలా దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీసేవలు...



ఎస్ఆర్ పురం న్యూస్... ప్రపంచం మెచ్చేలా భారతదేశన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సేవలకు ఆకర్షతులై బిజెపి పార్టీలో త్వరలో చేరుతున్నానని స్వర్ణ భూమి ట్రస్ట్ చైర్మన్ మాజీ జిల్లా రైతు సంఘ అధ్యక్షుడు ఉడమలకుర్తి మాజీ సర్పంచ్ సురేష్ రాజు అన్నారు గురువారం ఎస్ఆర్ పురం మండలం ఉడమలకుర్తి పంచాయతీ ఉడమలకుర్తి గ్రామంలో ఎస్ ఆర్ పురం మండల బిజెపి అధ్యక్షులు జ్యోతి రెడ్డి సమక్షంలో కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గంగాధర నెల్లూరు నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ రాజేంద్రన్ పాల్గొన్నారు ఈ సందర్భంగా సురేష్ రాజు మాట్లాడుతూ నరేంద్ర మోడీ దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథకంలో నడిపిస్తున్నారు భారతీయ జనతా పార్టీ సేవలను గుర్తించి త్వరలో రాష్ట్ర అధ్యక్షులు జిల్లా అధ్యక్షుడు సమక్షంలో భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకుంటానని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని సురేష్ రాజు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా నాయకురాలు రాజమ్మ, వాసు తదితరులు పాల్గొన్నారు

# అర్ధరాత్రి మెకానిక్ షాప్‌లో చోరీ



పలమనేరు, అక్టోబర్, 16 ( గరుడ ధాత్రి న్యూస్ ) : పలమనేరు రూరల్ మండలం, కొలమాసనపల్లిలో వరుస దొంగతనాలు జరుగుతున్నాయి. పలమనేరు – కుప్పం జాతీయ రహదారి పక్కనే ఉన్న విజయ్ కార్ గ్యారేజ్ లో బుధవారం అర్ధరాత్రి దొంగలు చొరబడ్డారు. గ్యారేజ్లో ఉన్న విలువైన కార్ ఇంజన్లు, 4 కేసుల ఇంజన్ ఆయిల్, స్పేర్ పార్టులు అపహరించుకు వెళ్లినట్లు షాపు యజమాని విజయ్ తెలిపారు. దొంగిలించిన వస్తువుల విలువ సుమారు రెండు లక్షలు ఉంటుందని షాపు యజమాని చెప్తున్నారు. దొంగతనాలు అరికట్టడానికి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఆదర్శపాఠశాల ఇద్దరు విద్యార్థులు ఎంపిక

రామసముద్రం:–(గరుడ ధాత్రి)

రామసముద్రం మండలంలోని దిన్ని పల్లె సమీపంలో ఉన్న ఆదర్శ పాఠశాలలో చదువు తున్న ఇద్దరు విద్యార్థులు ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థిని ఎం పి సి. ఎన్. అర్చన ఇంటర్ ఫస్ట్ ఇయర్ నోమిషా అనే విద్యార్థులు. పీడీ ఇందిర మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లా పలమనేరులో జరిగిన అండర్ 19 జిల్లా స్థాయి పోటీలో అద్భుతమైన అటతీరుతో జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యారన్నారు. వీరు రాష్ట్రస్థాయికి ఎంపికవ్వడంతో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ మునిస్వామినాయక్, పాఠశాల చైర్మన్ బాలాజీ, ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు గ్రామ ప్రజలు వీరికి అభినందనలు తెలిపారు.



# మదనపల్లె నియోజకవర్గ మాల మహానాడు ఇంచార్జ్ గా అంబరీష్ నియామకం

రామసముద్రం:–(గరుడ ధాత్రి)

రామసముద్రం మండలం, ఎలవానెల్లూరు గ్రామ పంచాయతీ, గజ్జిగంగనపల్లి గ్రామానికి చెందిన టి.అంబరీష్ మదనపల్లి నియోజకవర్గ మాల మహానాడు ఇన్చార్జిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఈ పదవి బాధ్యతను అప్పగించినందుకు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి,ప్రజల సమస్యల పట్ల పోరాడుతానని తెలియజేశారు.అదేవిధంగా ఈ పదవి బాధ్యతను అప్పగించిన యమల సుదర్శనం, గుండా మనోహర్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



# సత్యవేడుపై పార్టీ దృష్టి సారించాలి

**- నాయకులతో శంకర్రెడ్డికి సమన్వయం లేదు.- నాయకుల్లో తీవ్ర అసంతృప్తి నెలకుంది.**

**- ఇలాగే ఉంటే లోకల్ బాడీ ఎన్నికల్లో ఉనికి కూడా కష్టమే**

**- బలంగా ఉన్న పార్టీని నిర్వీర్యం చేస్తున్నారు.- విజయ్ కుమార్ నాయుడు (సీనియర్ టీడీపీ నేత) మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్**

కేవీబీపురం న్యూస్ :
సత్యవేడు నియోజకవర్గంపై టీడీపీ అధిష్టానం దృష్టి సారించాలని తెలు గుదేశం పార్టీ సీనియ ర్ నేత, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్ నాయుడు పేర్కొన్నారు.ప్రస్తుతం నియోజకవర్గంలోని పరిస్థితుల దృష్యా ఆయ న మీడియా ముందుకు వచ్చారు. ఈ మేరకు ఆయన గురువారం పార్టీకి పలు సలహాలతొ కూడిన లేఖను సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొద్ది నెలలుగా సత్యవేడు టీడీపీలొ నెలకొన్న పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు.పార్టీ ఆవిర్భావం నుండి పార్టీని నముకున్న వారికి తీరని అన్యాయం చేస్తున్నారనిఅన్నారు. ఎమ్మెల్యే సస్పెంషన్ తరువాత సత్యవేడులొ పార్టీ చాలా బలహీనంగా మారిందన్నారు. అనతంరం వచ్చిన కో ఆర్డినేటర్ నాయకులను పక్కన పెట్టి ఆయన సొంత నిర్ణయాలను తీసుకోవడం బాధాకరమని అన్నారు. పార్టీఆదేశాలను శిరసా పాటించి ఎమ్మెల్యేని గెలిపించు కుంటే ఆయన ఆ పరిస్థితికి వెళ్లారని, ఆయన తరువాత వచ్చిన వారు, ఎమ్మె ల్యేపై కుట్రలు చేయడమే కాకుం డా,పార్టీ ఆదేశాలను తుంగ్గలొ తొక్కి,అధినేత ఆదేశాలకు వ్యతిరేఖంగా సభలు,సమా వేశాలను పెట్టిన వారికి కో ఆర్డినేటర్ పధవులు కట్ట బెట్టడం ధారుణమని అన్నారు.పార్టీలొ పరిస్థితులను సర్దుమనిగించి నామినేటెడ్ పధవులతో నాయకులు, కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపాలని, పార్టీని మరింత్త బలోపేతం చేయాలన్న ఉదేశంతో అధిష్టానం శంకర్ రెడ్డిని సత్యవేడుకు పంపిందని తెలిపా రు.అయితే మొదట్లో అందరితో సంప్రదింపులు జరిపిన ఆయన పదవుల పంపకాల్లో సొంత్త నిర్ణయాలు తీసుకోవడంతోనే చిక్కులు వచ్చా యని ఆయన తెలిపారు. పధవుల పంపకాల విషయంలొ కో ఆర్డినేటర్ ఏడు మండలాల నేతలతొ సమన్వయం చేసుకుని పదవులు ఇవ్వ లేదని, అందు చేతనే నియోజకవర్గం నేతలు ఆయన తీరును వ్యతిరేఖిస్తు న్నారని అన్నారు.శంఖర్ రెడ్డికి నేతలతొ సమన్వయం అయ్యే ధోరణి లేదని,ఈ పద్దతి సత్యవేడు లాంటి నియోజకవర్గం లో సరికాదని అన్నారు. ఇలాంటి పరిస్థితులను పార్టీ అదిష్టానం గుర్తిం చి సత్యవేడులొ నాయకులను మార్చకుండా, పార్టీని గాడిలొ పై పెట్టే



చర్యలు చేపట్టాలని కోరారు.ఈ పరిస్తితులను అదిష్టాణం దృష్టిలో పెట్టుకోకుంటే త్వరలొ జరగనున్న లోకల్ బాడీ ఎన్నికల్లొ తీవ్ర నష్టం తప్పదని ఆయన జోస్యం చెప్పారు.దయచేసి రాష్ట్ర నాయకులు చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. దీనిపై అధిష్టా నం సమయస్పూర్తి నిర్ణయం తీసుకుంటుంద న్న ఆశాభావం వ్యక్తం చేసారు

## సుమారు 400 కిలోమీటర్ల దూరం కర్నూలులో జరిగే సమావేశాలకు

# వాకాడు డిపో బస్సులను పంపడమేంటి?

**-ఈ ప్రాంత ప్రయాణికులను రెండు రోజులు ఇబ్బంది పెట్టడం ఏంటి**

కోట అక్టోబర్ 16 (గరుడ ధాత్రి న్యూస్). కర్నూలులో ప్రధానమంత్రి మోడీ పాల్గొనే సమావేశానికి సుమారు 400 కిలోమీటర్ల దూరంలో ఉన్న వాకాడు డిపో బస్సులను పంపినందువలన ఈ ప్రాంత ప్రయాణికులకు రెండు రోజులు ఇబ్బందులు పాలు చేసే కార్యక్రమం సబబేనా అని ఈ ప్రాంత వాసులు తమ అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలంలో సమావేశాలకు బస్సులు పంపే కార్యక్రమం పరిపాటి అయిపోయింది. అది కూడా ఏ 100 లేక150 కిలోమీటర్లు కాకుండా సుమారు 400 కిలోమీటర్లు దూరం ఉన్న ఇచ్చటి బస్సులను పంపడం ఏమిటని ఈ ప్రాంత ప్రయాణికులకు అసౌకర్యం కలిగించడం ఏమిటనిప్రజలుప్రయాణికులుచర్చించుకుంటున్నారు.

కోట బస్టాండ్ నుండి కోట వాకాడు చిట్టమూరు మండలాలకు చెందిన ప్రయాణికులు ప్రతినిత్యం వందల సంఖ్యలో నెల్లూరు, తిరుపతి ,గూడూరు నాయుడుపేట ఇతరత్రా దూర ప్రాంతాలకు సైతం ప్రయాణం చేస్తుంటారు. ఈ నేపథ్యంలో గురువారంకోటబస్టాండులోవందలాదిమంది మహిళలు, పసిబిడ్డలుబస్సు కొరకు వేచి ఉండడం కాన వచ్చింది. ఈ పరిణామాలకు సంబంధిత ఆర్టీసీశాఖవారునిమిత్తమాత్రులే. పాలకులు శాసిస్తే ఆ నిర్ణయం ప్రకారమే వారు నడుచుకుంటారు. ఇటీవల అనంతపురంలో జరిగిన సమావేశానికి సైతం వాకాడు నుండి బస్సులు వెళ్లాయి. కడపకు వెళ్లాయి. నెల్లూరు తిరుపతి జిల్లాల ఆర్టీసీ డిపోల నుండి సైతం దూరప్రాంతాలకు సమావేశాలకు బస్సులు



పంపడం సబబు కాదని ప్రజలు భావిస్తున్నారు. ఇకనైనా ఆయా ప్రాంత ప్రజల ప్రయాణికుల బాధలను గుర్తించిప్రభుత్వంప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చర్యలుచేపట్టాలనిపాలకులకు ప్రజలు తమ బాధలను వ్యక్తం చేస్తు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మురుగు నీటి కాలువల్లో పేరుకుపోయిన మట్టి తొలగింపు.

**- దగ్గరుండి పనులను పర్యవేక్షించిన మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు.**

**- పూడిన కాలువల వివరాలు తెలిపితే చర్యలు తీసుకుంటాం.**

కుప్పం,అక్టోబర్ 16 (గరుడ ధాత్రి న్యూస్): కుప్పం మున్సిపల్ పరిధిలో మట్టి, చెత్తా,చెదారాలతో నిండిపోయిన మురుగునీటి కాలువలను శుభ్రపరిచే కార్యక్రమాన్ని ప్రారంభించారు. గురువారం కుప్పం పట్టణ నడిబొడ్డులోని పెద్ద కాలువల్లో చెత్తాచెదారం తొలగింపు పనులను చేపట్టారు. ఈ పనులను మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు దగ్గర వుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ, మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడైనాను సరే మట్టి చెత్తాచెదారాలతో నిండిపోయిన కాలువలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. వెంటనే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. పట్టణంలోని వీదులను పరిశుభ్రంగా ఉంచుకొనేందుకు ప్రజలు కూడా సహకరించాలన్నారు. ఇండ్లలో వేరుపడే చెత్తాచెదారాలను మున్సిపాలిటీ చెత్త సేకరణ వాహనాలలో ఇవ్వాలని కోరారు. అలా కాకుండా చెత్తాచెదారాలను మట్టిని మురుగునీటి కాలువలలో వేస్తే సమస్యలు వస్తాయన్నారు. కాలువలలో నీరు పేరుకుపోయి దోమల ఉత్పత్తికి దోహదపడగలదన్నారు. ములుగునీటి కాలువలో దుర్వాసనలు వెదజల్లి ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందన్నారు. ప్రజలు ఎవ్వరు కూడా చెత్తాచెదారాలను మురుగునీటి కాలువలలో వేయవద్దని విజ్ఞప్తి చేశారు. ఇంటిని ఇంటి పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలన్నారు



## జీఎస్టీ తగ్గింపు గురించి ప్రజలకు వివరించిన కంచర్ల శ్రీకాంత్.



కుప్పం,అక్టోబర్ 16 (గరుడ ధాత్రి న్యూస్): కూటమి ప్రభుత్వం సవరించిన జీఎస్టీ ఫలితంగా ప్రజలకు ఎంతో మేలు జరిగిందని ప్రభుత్వ విప్, కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ ప్రాజెక్ట్ సలహా మండలి పొలిటికల్ చైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ప్రజలకు వివరించారు. గురువారం కుప్పం మున్సిపల్ పరిధిలోని 166 పోలింగ్ కేంద్రం పరిధిలో డోర్ టు డోర్ ద్వారా ప్రజలకు జిఎస్టి లాభాలపై ముద్రించిన ప్రత్యేక కరపత్రాలను ఆయన పంపిణీ చేశారు. జీఎస్టీ వల్ల పేదలకు ఎంతో మేలు జరిగిందన్నారు. నిర్మాణ, వ్యవసాయ రంగాలకు కూడా ఊతమిచ్చినట్లు అయిందని ఆయన ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ సలహా మండలి సభ్యులు ఎస్. రాజ్ కుమార్, రాష్ట్ర వన్య కుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ కే.ఎం. వేణుగోపాల్, టిడిపి నాయకులు కాణిపాకం వెంకటేష్, శ్రీధర్, జాకీర్,కె.కన్నన్, దామోదరం నాయుడు, శ్రీనివాసులు, సోమశేఖర్, అప్పు, కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపు వల్ల అన్ని వర్గాల ప్రజలకు ఎంతోమేలు.

**- ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్.- కుప్పంలో భారీ ఎత్తున జీఎస్టీ అవగాహన ర్యాలీ.**



కుప్పం,అక్టోబర్ 16(గరుడ ధాత్రి న్యూస్): ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణ వల్ల అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు జరిగిందని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ విప్, కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ ప్రాజెక్ట్ సలహా మండలి పొలిటికల్ చైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. గురువారం కుప్పంలో భారీ ఎత్తున జీఎస్టీ అవగాహన ర్యాలీని నిర్వహించారు. ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలు, వ్యవసాయ యంత్రాలతో పాటు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు . కుప్పం పట్టణ ప్రధాన రహదారిలోని చెరువు కట్ట వద్ద నుండి రైల్వే గేట్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ, నిర్మాణ రంగానికి, ఎంతో మేలు జరిగిందన్నారు. ప్రజలకు అవసరమైన 147 వస్తువులపై జీఎస్టీ తగ్గింపును ప్రభుత్వం తీసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు, సూపర్ జీఎస్టీ -సూపర్ సేవింగ్స్ అవగాహనా సదస్సు లను చేపట్టడం జరుగుతున్నదన్నారు. నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆదాయాన్ని తగ్గించుకుని సామాన్య, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే నిత్యవసర వస్తువులకు జీఎస్టీ తగ్గించిందనన్నారు. జిఎస్టి తగ్గింపు కారణంగా నిర్మాణదారుకు ఖర్చు తగ్గుతుందని, నిర్మాణ రంగ ఖర్చులు తగ్గి నూతన నిర్మాణాలకు ప్రోత్సాహం లభించిందన్నారు. కూటమి ప్రభుత్వ నిర్ణయంతో వినియోగదారులకు తక్కువ ఖర్చుతో లాభం, భవిష్యత్తుకు మేలైన పెట్టుబడి పెట్టుకునే అవకాశం లభిస్తుందనన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగ్గించిన జిఎస్టి ద్వారా నిర్మాణ రంగానికి ఊతం లభించి, సామాన్య, మధ్యతరగతి వర్గాల ప్రజలకు వ్యయం తగ్గి మేలు కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ సలహా మండలి సభ్యులు ఎస్. రాజ్ కుమార్, అర్బన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, మున్సిపల్ చైర్మన్ సెల్వ రాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు దామోదరం నాయుడు, జాకీర్,కె.కన్నన్, కుప్పం గ్రామీణ విద్యుత్ సహకార సంస్థ డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# గరుడ దాత్రి వార్తకు స్పందన

**-సమస్యను పరిష్కరించిన అధికారులు,**



శ్రీకాళహస్తి అక్టోబర్ 16 (గరుడ దాత్రీ న్యూస్) శ్రీకాళహస్తి నియోజకవర్గం శ్రీకాళహస్తి మండలం చుక్కల నిడుగులు పంచాయతీ పరిధిలో ఉన్న ఓటు గుంట ఎస్టీ కాలనీ లో " వీధి దీపాలు వెలగక అంధకారంలో ఓటు గుంట సెంటర్ చిట్టచికటలో భయభ్రాంతులతో ఎస్టి కాలనీ వాసులు " అక్టోబర్ 14 తేదీ గరుడదాత్రి పత్రిక శీర్షిక కథనం మేరకు ఎమ్మెల్యే స్పందించి, అధికారులకు ఆదేశాలు జారీ చేసి, తక్షణమే వీధిలైట్లు ఏర్పాటు చేసి, సమస్య పరిష్కరించిన, ఎమ్మెల్యేకు సంబంధిత అధికారులకు, ఎస్టి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రక్తహీనత లేకుండా చూసుకోవాలి



సదుం గరుడ రాత్రి అక్టోబర్ 16
ప్రతి మహిళ రక్తహీనత లేకుండా చూసుకోవాలని సిడిపిఓ వాణిశ్రీ దేవి అన్నారు గురువారం అమ్మగారి పల్లె లోని అంగన్వాడి కేంద్రంలో ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మాస ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తహీనత వల్ల అనీమియా వస్తుందని మంచి పౌష్టికాహారం తీసుకోవాలని చెప్పారు. గర్భవతులు బాలింతలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా అందించే పోషకాహారం ప్రతి గర్భవతి తీసుకోవాలన్నారు . ఆరోగ్య కరమైన బిడ్డకు జన్మ ఇవ్వాలని సకాలం లో వైద్య నిపుణుల సలహాలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ మల్లీశ్వరి మహిళా పోలీసు, ఆశ కార్యకర్తలు , అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక



సదుం గరుడ ధాత్రి అక్టోబర్ 16
ఇటీవల మదనపల్లిలో జరిగిన జిల్లా పోటీల్లో చదుము లోని మహాత్మా జ్యోతి పూలే గురుకుల పాఠశాల మరియు కళాశాల విద్యార్థులు రాణించారు. ఇందులో భాగంగా సీనియర్ ఇంటర్ విద్యార్థులు యుగంధర్ రాజేష్ లు రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ జట్టుకు ఎంపికయ్యారు. వీరిని గురువారం కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు శేఖర్ అభినందించారు. మరిన్ని పోటీలకు ఎదగాలని ఆశించారు.

## ఈ-పంట నమోదు వేగవంతం చేయండి



గుడిపాల,అక్టోబరు 16 (గరుడదాత్రి న్యూస్):రైతులు పండించిన పంటలను తప్పనిసరిగా ఈ క్రాప్ నమోదు చేయించాలని మండల వ్యవసాయాధికారిణి సంగీత తెలిపారు.గురువారం మండలంలోని పేయనపల్లి వడ్డీ ఇండ్లు లో ఈ క్రాప్ నమోదును పరిశీలించారు.ఈ-పంట నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు. విఆర్ఓ భవదీప్, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ సాయిజ లు ఉన్నారు...

## తొడతరలో పాఠశాలనుజిల్లా ఉపవిద్యాశాఖ అధికారి ఇందిర ఆకస్మిక తనిఖీ : చేశారు



తవణంపల్లి గరుడథాత్రి న్యూస్అక్టోబర్ 16మండలంలోని గురువారం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల తొడతర మరియు మోడల్ ప్రైమరీ ప్రాథమిక పాఠశాల తొడ తరను జిల్లా ఉప విద్యాశాఖ అధికారి ఇందిర విద్యాశాఖ అధికారి హేమలత అకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం మధ్యాహ్నం భోజనం నుపరిశీలించి వంట తయారీకి గ్యాస్ మాత్రమే వాడాలని తెలిపారు. వంట పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. తొడతర మోడల్ ప్రైమరీ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలనుపెంపొదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి, మోహన్ రెడ్డి -2, పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## నాయీ బ్రాహ్మణ సోదరులు ధన్వంతరి జయంతి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి....-కోలా ఆనంద్,



శ్రీకాళహస్తి అక్టోబర్ 16( గరుడ దాత్రీ న్యూస్): నాయీ బ్రాహ్మణుల కులదైవం ధన్వంతరి జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో 18.10.25 శనివారం ఉదయం 8 గంటలకు తిరుపతి పట్టణంలోని గాంధీభవన్ నందు రాష్ట్రంలోని సుమారు వెయ్యి మంది నాయి బ్రాహ్మణులతో నాదస్వరం,డోలు విద్వాంసులతో శోభయాత్ర ,కచేరి చేయబడుతుందని,ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, తిరుమల దేవస్థానం చైర్మన్ బి రాజగోపాల్ నాయుడు, తిరుపతి శాసనసభ్యులు అరణి శ్రీనివాస నాయకులు పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి పట్టణంలోని నాయీ బ్రాహ్మణ సోదరులందరూ నాదస్వరం, డోలు వాయిద్యాలతో మీ యొక్క దైవం ధన్వంతరి జయంతి కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

# సమాజ సేవే నా జీవిత ఆశయం

## -డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు

శ్రీకాళహస్తి అక్టోబర్ 16 (గరుడ దాత్రీ న్యూస్): సమాజ సేవే తన జీవిత ఆశయమని ప్రముఖ సంఘం సేవకులు, విశాలాంధ్ర జాతీయ దినపత్రిక శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు చెప్పారు. సత్యవేడు నియోజకవర్గం బుచ్చినాయుడుకండ్రిగ మండలం గోవిందప్పకండ్రిగ ప్రాథమిక పాఠశాలలో చదివే విద్యార్థులు 70మందికి గురువారం ఆయన విద్యా సామాగ్రి పంపిణీ చేశారు. ఇందులో భాగంగా విద్యార్థులకు పలకలు, నోటు పుస్తకాలు, పెన్సిళ్లు, పెన్నులు వంటి సామాగ్రి అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు మాట్లాడుతూ... తాను గత కొన్నేళ్లుగా శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, రేణిగుంట మండలాల్లో వేలాది మంది విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేస్తున్నానని తెలిపారు. ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులను ప్రోత్సహించడంతో పాటు వారికి తనవంతు సహకారం అందివ్వాలనే ఆశయంతో ఈ సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టానన్నారు. తాను పేద కుటుంబంలో జన్మించినందున... పేద విద్యార్థుల కష్టాలు తెలుసన్నారు. విద్యతో పేదరికం జయించవచ్చున్నారు. అందుకే పేద విద్యార్థులను తాను ప్రోత్సహిస్తున్నానని కోటేశ్వరబాబు తెలిపారు. గోవిందప్పకండ్రిగ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.సుబ్రహ్మణ్యం సూచనల మేరకు తాను ఈ పాఠశాలకు వచ్చి విద్యార్థులకు తనవంతు సహకారం అందిస్తున్నన్నారు. ఈ పాఠశాలకు వచ్చి విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ చేసినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. భవష్యత్తులో కూడా ఈ సేవా కార్యక్రమం కొనసాగిస్తానని డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరరబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో



పాఠశాల ఉపాధ్యాయులు చలమని, స్వరూప, పవిత్ర, విశాలాంధ్ర తొట్టంబేడు విలేకరి పురుషోత్తం, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు

# గూగుల్ రాకతో రాష్ట్రానికి ఆదాయంతో పాటు మెండుగా ఉద్యోగ అవకాశాలు

## -మీడియా సమావేశంలో ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి

పలమనేరు, అక్టోబర్, 16 ( గరుడ ధాత్రి న్యూస్ ) : గూగుల్ రాకతో ఏఐ సిటీగా విశాఖపట్నం రూపాంతరం చెందుతొందని దీంతో రాష్ట్రానికి భారీ ఆదాయంతో పాటు యువతకు 1.88 లక్షల ఉద్యోగావకాశాలు చేకూరనున్నాయని పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటుపై గూగుల్ సంస్థతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకున్న అంశాన్ని వివరిస్తూ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....విశాఖపట్నంలో ఒక గిగావాట్ (%+ఔ%) హైపర్స్కేల్ డేటా సెంటర్ క్యాంపస్ ను అభివృద్ధి చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గూగుల్తో అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం శు భపరిణామమన్నారు కూటమి ప్రభుత్వం చొరవతో, వైజాగ్లో ఏర్పడుతున్న ఏఐ సిటీకి దాదాపు %వి%10 బిలియన్ల పెట్టుబడి పెట్టనుందన్నారు ఆసియాలో గూగుల్ చేపట్టిన అతిపెద్ద ప్రాజెక్టులలో ఒకటిగా విశాఖపట్నంలో ఈ సెంటర్ నిలవనుందన్నారు రాష్ట్రం ఒక స్వర్గధామంగా మారుతోంది. వైజాగ్ లో 1 గిగావాట్ సామర్థ్యంతో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేయడం, భారతదేశాన్ని డిజిటల్ పవర్ హౌస్ మార్చే దిశగా తొలి అడుగుగా నిలుస్తుందని అన్నారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అంచనా ప్రకారం, ఈ ప్రాజెక్ట్ 2028-2032 కాలంలో సగటున సంవత్సరానికి రూ.10,518 కోట్ల జీఎస్డీపీ వాటాతోపాటు సుమారు 1,88,220 ఉద్యోగాలను సృష్టించనుందని వివరించారు గూగుల్ క్లౌడ్ ఆధారిత ఉత్పత్తుల ద్వారా సంవత్సరానికి రూ.9,553 కోట్ల అదనపు ఆదాయం సమకూరుతుందని తెలిపారు మొత్తం ఐదేళ్ళలో సుమారు రూ.47,720 కోట్ల ఆర్థిక లక్ష్యాన్ని చేరుకోనుందని, సీఎం చంద్రబాబు బ్రాండింగ్, మంత్రి లోకేష్ నిరంతర కృషితో గూగుల్ 10 బిలియన్ డాలర్ల



పెట్టుబడి విశాఖకు వచ్చేసిందన్నారు దేశంలో సురక్షిత నగరాల్లో ఒకటిగా గుర్తింపు తెచ్చుకున్న గ్రేటర్ విశాఖపట్నం.. ఇప్పుడు ఐటీ, డేటా సిటీ నగరంగా రూపాంతరం కానుందన్నారు

# సూపర్ మోడీ... సూపర్ జీఎస్టీ

### అమరావతి రూపశిల్పి నారా చంద్రబాబు నాయుడు.

### పేదవారికి ఆర్థిక భారం తగ్గించిన మన ప్రధానమంత్రి గారికి నా హృదయపూర్వక అభినందనలు.

### దేశ చరిత్రలోనే కొత్తగా తరతరాలకు నాంది పలికిన సూపర్ మోడీ..... సూపర్ జీఎస్టీ.

మనుబోలు. 16.10.2025.(గరుడ దాత్రి )ప్రతి పేదవారికి ప్రతి వర్గానికి మేలు చేసేలా తక్కువ జీఎస్టీ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ 2.0 అమల్లోకి తెచ్చిన మన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి, మన ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి డిప్యూటీ సీఎం కొణిదల. పవన్ కళ్యాణ్ గారికి కూటమి ప్రభుత్వానికి నా ప్రత్యేకమైన అభినందనలు తెలుపుతూ తెలుగు ప్రజల అభివృద్ధికి అలుపు ఎరగని నాయకుడిగా రాజకీయంగా ఆర్థికంగా 100 సంవత్సరాల ముందు చూపుతో ఆలోచన గల పరిజ్ఞానవంతుడు ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తు కోసం పుట్టిన మన ఇంటి పెద్ద బిడ్డగా ఆర్థికంగా దిగజారిన ఆంధ్రని తన విజ్ఞానపు విజినరీతో సీఎం గా వచ్చిన 15 నెలల్లోనే ఓ పవిత్రమైన బాధ్యతగా ఇచ్చిన ప్రతి హామీని నిలబెడుతూ 15 నెలల్లోనే కొన్ని లక్షల కోట్ల బకాయిలు చెల్లించి, కొన్ని లక్షల వేల కోట్ల పెట్టుబడులు సాధించి ఇంత గొప్ప మార్పు తెచ్చి జాతీయస్థాయిలో ఏపీకి 5 అవార్డులు తెచ్చిన ఘనుడు చంద్రబాబు నాయుడు గారికి మన అమరావతికి.



సి. ఆర్. డి. ఏ. కుప్పానికి ఇంద్రకీలాద్రి నీరు తెచ్చిన మీ పట్టిదలకు ఇవే ప్రతిరూపం ఆటో వాళ్లకు ఇ. యం. ఐ. రైతుకు అన్నదాతగా విద్యార్థులకు జ్ఞానవంతుడుగా అవ్వ తాతలకు పెద్ద బిడ్డగా, వితంతువులకు అన్నదమ్ముడుగా , తెలుగు ప్రజల మెచ్చారు ఆంధ్ర రాష్ట్ర తలరాతలు మారుస్తున్నావు దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా చేయగలరని మా నమ్మకం పేదరికం లేని రాష్ట్రంగా చేయగలరని ఆ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా మీకు ఉండాలని ఆ భగవంతుని కోరుకుంటున్నాను అలాగే తండ్రికి మించిన తనయుడు జ్ఞానవంతుడు పట్టుదలకు ప్రతిరూపం, నిజాయితీకి నిలువెత్తిన నిదర్శనం గూగుల్ కంపెనీ



ఆంధ్రప్రదేశ్ ఆశాకిరణం. యువతకు యువగళ్లంలో విద్యా, ఉపాధి,సంక్షేమ,భద్రత, సామాజిక న్యాయం యువగళం ఇచ్చిన మాట నెరవేరుస్తూ యువతకు 20 లక్షల ఉద్యోగుల కోసం విజనరీ కొడుకుగా వచ్చిన 15 నెలల్లోనే అమెరికా ఇతర దేశాల సహకారంతో 15 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు తెచ్చి విశాఖపట్టణం లోనే 15 మిలియన్ డాలర్స్ గూగుల్ డేటా, ఏఐ హబ్ గా మారుస్తూ మా విజినరీ తనయుడు యంగ్ డైనమిక్ ఇండస్ట్రియల్ క్రియేటర్ విజినరీ లీడర్ విద్య,ఐటీ శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ నారా లోకేష్ గారికి నా ప్రత్యేకమైన అభినందనలు

# ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మాసోత్సవాళ్ళ ముగింపు కార్యక్రమం

వలేటివారిపాలెం కందుకూరు ప్రాజెక్టు వలేటివారిపాలెం టు సెక్టార్ సిడిపిఓ కే ఉషారాణి మేడం సూచనల మేరకు బడే వారి పాలెం అంగన్వాడి సెంటర్ ను పౌష్టికాహార మాస ఉత్సవాల ముగింపు కార్యక్రమం జరుపటమైనది ఈ ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సునీత మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబానికి బలమైన పునాది అనే థీమ్ తో బాల్యం నుండి వృద్ధుల వరకు ఊబకాయం నివారణకు ఉప్పు చక్కెర నూనె వినియోగం తగ్గించాలని ఆకుకూరలు పండ్లు కూరగాయలు మిల్లెట్స్ వినియోగం పెంచాలని పిల్లలకు శారీరక వ్యాయామం ఆటలు మొదలగునవి చిన్నప్పటి నుండే అలవాటు చేయాలని అంగన్వాడీ సెంటర్ పరిధిలోని లబ్ధిదారులందరూ సెంటర్ నుండి లభించే పౌష్టికాహారమును అందరూ వినియోగించుకోవాలని మూడు సంవత్సరములు నిండిన ప్రతి బిడ్డను అంగన్వాడీ సెంటర్లో నమోదు చేయాలని తెలుపడమైనది ఎం ఎల్ హెచ్ పి జి అనూష మేడం మాట్లాడుతూ ఊబకాయం వల్ల బాల్యం నుండి వృద్ధులలో ఎవరికైనా శరీరంలోని





కొలెస్ట్రాల్ శాతం పెరిగి గుండెకు సంబంధ వ్యాధులు దరిచేరతాయని ప్రతి ఒక్కరు తమ ఆరోగ్య శై లిని మార్చుకొని అందరూ మంచి పౌష్టికాహారం తీసుకుంటూ ఆరోగ్యంగా జీవించాలని తెలియజేయడమైనది స్కూల్ టీచర్ శాంతి మాట్లాడుతూ పిల్లలకి సెల్ఫోన్ల వాడకం తగ్గించాలని శారీరక వ్యాయామం ఆటలకు ప్రోత్సహించాలని తెలపడం అయినది ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ సునీత మేడం ఎం ఎల్ హెచ్ పి అనూష మేడం స్కూల్ టీచర్ శాంతి మేడం అంగన్వాడి వర్కర్స్ మనోహర్ రమా రాధ భారతి ఆశలు అంగన్వాడి హెల్పర్ వరలక్ష్మి గ్రామస్తులు పాల్గొనడం జరిగినది

# పేద మధ్యతరగతి వారికి జీఎస్టీ తగ్గింపు ఓ వరం

## -రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ మునుస్వామి

రామకుప్పం అక్టోబరు 16 గరుడ దాత్రి న్యూస్ కూటమి ప్రభుత్వం అందించిన జీఎస్టీ పేద మధ్యతరగతి వర్గాల వారికి ఓ వరం లాంటిదని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ మునుస్వామి పేర్కొన్నారు గురువారం మండలంలోని బల్ల గ్రామంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్



కరపత్రాలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపుతో సామాన్య మధ్యతరగతి వారికి ఆర్థికంగా ఎదగదలతో పాటు కుటుంబ జీవన విధానం మెరుగుపడుతుందని పేర్కొన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో పాటు కూటమి ప్రభుత్వంతో రాష్ట్రాన్ని అనేక రంగాల్లో ముందుకు తీసుకెళుతున్నట్లు చెప్పారు ముఖ్యంగా కూటమి ప్రభుత్వం తగ్గించిన జివిస్టి నీ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెంకటరమణ మాజీ ఎంపీటీసీ నాగభూషణం ఎర్రప్ప సత్తి తదితరులు పాల్గొన్నారు

# ఉచిత రక్త వైద్య పరీక్షలకు స్పందన.

## -గుడిపల్లి మండల టిడిపి అధ్యక్షులు సుబ్రమణి.

కుప్పం,అక్టోబర్ 16 (గరుడ ధాత్రి న్యూస్): గుడిపల్లి మండలంలో గురువారం ప్రారంభించిన ఉచిత రక్త వైద్య పరీక్షల శిబిరం విజయవంతంగా కొనసాగుతోందని గుడుపల్లె మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుబ్రమణి తెలిపారు. గురువారం గుడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 49 రకాల ఉచిత రక్త పరీక్షలు మెగా క్యాంప్



ప్రారంభమైందన్నారు. అలాగే గుడిచెంబగిరి,ఒంటిపల్లి, అవు లతిమ్మనపల్లి, పెద్ద గొల్లపల్లి, గుడి కొత్తూరు, పెద్ద భజన వాడ ప్రాంతాలలో కూడా నిర్వహించడం జరిగిందన్నారు. మొత్తం 264 శ్యాంపిల్స్ తీసుకోడం జరిగిందన్నారు. ప్రజలందరూ ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పరిసరాలు పరిశుభ్రతతో ఆరోగ్యం పదిలం -వైద్యాధికారి పూజిత

రామకుప్పం అక్టోబర్ 16 గరుడగాత్రి న్యూస్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని విజాలాపురం వైద్యాధికారి పూజిత పేర్కొన్నారు గురువారం పిజ్జాపురం సమీపంలో ఉన్న ఎస్టి ఆశ్రమ బాలికల పాఠశాలలో విద్యార్థులకు హెల్త్ చెకప్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు ముఖ్యంగా చేతులను శుభ్రంగా ఉంచుకొని నిత్యం స్నానం చేసి పౌష్టిక ఆహారాన్ని సేవించాలని సూచించారు ముఖ్యంగా పరిసరాల్లో నీరు నిల్వ ఉండడం వల్ల దోమల సంఖ్య అధికమై డెంగు మలేరియా వంటి వ్యాధులు సంభవించే ప్రమాదం ఉందని సూచించారు కావున నీరు నిల్వ ఉండకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని విశ్వసించారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది శైలజ ఆశా వర్కర్లు, విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు





# వాహన, ఆయుధ పూజలు చేపట్టిన ఎమ్మెల్యే





పలమనేరు, అక్టోబర్, 16 ( గరుడ ధాత్రి న్యూస్ ) : విజయదశమి సందర్భంగా సాంప్రదాయబద్దంగా ఏటా నిర్వహించే వాహన, ఆయుధ పూజలను ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి గురువారం నిర్వహించారు. పలమనేరు పట్టణంలోని ఆయన స్వగృహంలో తన సతీమణి రేణుకా రెడ్డితో కలసి ఘనంగా పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా వాహనాలతో పాటు రక్షణా ఆయుధాలు, పనిముట్లకు పూజలు చేశారు. అంతకు ముందు టీడీపీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు మరియు చిత్తూరు మాజీ ఎంపీ స్వర్గీయ నూతన కాల్వ రామకృష్ణ రెడ్డిల చిత్ర పటలకు వారు పూజలు నిర్వహించి స్మరించుకున్నారు. అనంతరం కార్యాలయ సిబ్బంది మరియు డ్రైవర్లు తదితరులకు దసరా కానుకలను అందించారు. ఈ పూజా కార్యక్రమాల్లో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బైరెడ్డిపల్లిలో మిరప పంట - సందర్శన చేపట్టిన ప్రధాన శాస్త్రవేత్త - కోఆర్డినేటర్, డా. ఎ.రామకృష్ణ రావ్,

బైరెడ్డిపల్లి గరుడదాత్రి అక్టోబర్16 జిల్లా ఏరువాక కేంద్రం, చిత్తూరు, ప్రధాన శాస్త్రవేత్త %డ% కోఆర్డినేటర్, డా. ఎ.రామకృష్ణ రావ్, 'బైరెడ్డిపల్లి లో 'మిరప పంట' ను గురువారం క్షేత్ర సందర్శన చేయడం జరిగినది.



ప్రస్తుతం మిరప పంటలో రసం పీల్చు పురుగులు "తామర పురుగులు" ఆశించి నష్టం కలుగ చేస్తున్నట్లుగమనించడంజరిగింది. రసం పీల్చుపురుగుల నివారణకు గాను రైతులకు ఈ క్రింది వ్యవసాయ సూచనలును ఆయన రైతులకు తెలియజేయడం జరిగినది. వేపనూనె 10000%జూజూఎ%: 2 మి. లి./లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని మరియు ఎకరానికి 10 నుంచి 20 పసుపు, నీలి రంగు జిగురు అట్టలను పొలంలో పెట్టుకోవాలి.అవసరాన్ని బట్టి రసాయన పురుగుమందులయిన ఇమిడాక్లోప్రిడ్ 0.4మి.లీ/లీ లేదా ఎసిటామిప్రిడ్ 0.2గ్రా/లీ లేదా దయోమిథాక్జమ్ 0.2గ్రా/లీ కలిపి పిచికారీ చేసుకోవాలని రైతులకు సూచించారు.మిరపలో ఆశించే 'కాండం మరియు కాయ తొలిచే పురుగు' నివారణకు "లింగా కర్షక బట్టలు" ఏకరానికి 20 చెప్పున పెట్టుకోవాలని రైతులకు సూచించారు.పై వ్యవసాయ సూచనలను రైతు సేవ కేంద్రాల ద్వారా రైతులందరికీ తెలియజేయవలసిందిగా డా. రామకృష్ణారావు, ప్రిన్సిపల్ సైంటిస్ట్, వ్యవసాయ అధికారిని కోరారు.ఈ కార్యక్రమంలో బైరెడ్డిపల్లి రైతు సేవ కేంద్రం వి.ఏ.ఏ. మధు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలి

నారాయణ ఖేడ్)
ప్రతి ఒక్కరూ పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని అవగాహన
ప్రతి ఒక్కరూ పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పొగాకు నియంత్రణ సూపర్వైజర్ విష్ణు వర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం నారాయణఖేడ్ పట్టణంలో మరియు వివిధ చౌరస్తాల్లో టొబాకో యూత్ క్యాంపెయిన్ ప్రారంభించారు. యువతను లక్ష్యంగా చేసుకుని 60 రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. పొగాకు ఉత్పత్తులైన గుట్కా కైని, జర్దా సిగరేట్, చుట్ట, బీడీ, పాన్ మసాలాలు వినియోగించడం ద్వారా నోరు, గొంతు, ప్రేగు, ఊపిరితిత్తులు, గుండె క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందన్నారు. పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించాలన్నారు.
బహిరంగ ప్రదేశాల్లో పొగాకు ఉత్పత్తులను వినియోగించకూడదని సూచించారు. ర్యాలీ అనంతరం కాలనీ కూడలిలో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలోపొగాకు నియంత్రణ సూపర్వైజర్ విష్ణు వర్ధన్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రణాళిక మాజీ సభ్యులు,ప్రజా ప్రతినిధులు.వివిధ గ్రామాల నాయకులు, పోలీసు సిబ్బంది , మరియు ఇతరులుపాల్గొన్నారు.

# జీవీకే 108 ఆధ్వర్యంలో సిపిఆర్ పై అవగాహనా కార్యక్రమం



మునిపల్లి 15అక్టోబర్)
సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండల పరిధిలోని బుదేరా శివారులోని మహిళా డిగ్రీ రెసిడెన్షియల్ కళాశాలలో బుధవారం నాడు జీవీకే ఈఎంఆర్ఐ 108సేవల ఆధ్వర్యంలో కాలానుగుణంగా వచ్చే వ్యాధుల పట్ల అవగాహన కొరకు శిక్షణ తరగతులను నిర్వహించడం జరిగింది. అత్యవసర పరిస్థితులలో ఎవరైనా కార్డియక్ అరెస్ట్ అయినప్పుడు సిపిఆర్ చేసి వ్యక్తిని ప్రాణాపాయం నుండి ఏవిదంగా తప్పించ వచ్చో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం మేనేజర్ షేక్ జాన్ షాహిద్,ఈఎంటి కిరణ్,పైలట్ రవీందర్, కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# న్యాల్ కల్ మండల ఎంపీడీఓ గూడెం శ్రీనివాస్ బదిలీ..!

## - ఇన్చార్జి ఎంపీడీఓగా ఎంపీఓ సౌజన్య..!!

న్యాల్కల్)
జిల్లా ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు మండల ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ మొగుడంపల్లి మండల పర్యవేక్షకులుగా బదిలీ అయ్యారు. ఇదివరకు న్యాల్ కల్ మండల ఎంపీఓగా విధులు నిర్వహిస్తున్న సౌజన్యను ఇంచార్జ్ ఎంపీడీఓగా నియమితులయ్యారు. త్వరలోనే నిర్మల్ మండలానికి చెందిన ఓ రెగ్యులర్ (మహిళ) ఎంపీడీఓగా విధుల్లో చేరనున్నారు అని తెలిసింది





# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న పట్లోళ్ల సుధాకర్ రెడ్డి

నారాయణఖేడ్ )
నారాయణఖేడ్ మండల పరిధిలోని నర్సాపూర్ గ్రామ ఆప్తులు పండరి మేనకోడలు జన్మదిన వేడుకల్లో పాల్గొనీ చిన్నారిని ఆశీర్వదించిన పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులులి వారితో పాటు పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ,సర్దార్ నాయక్,పండరి, తదితర గ్రామ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణకు టీకాలు వేసిన పశు వైద్య సిబ్బంది



రాయికోడ్ 15సెప్టెంబర్)
సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని రాయికోడ్, ఇటికెపల్లి, సంగాపూర్, కోడూరు గ్రామాలలో బుధవారం నాడు 253 పశువులకు 41 మంది సమక్షంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయడం జరిగిందని పశు వైద్యాధికారి పాండియన్ తెలిపారు.ఈ వ్యాధి వల్ల పశువులు మేత సరిగ్గా మేయవని, శరీరం వణుకుతున్నట్టుగా ఉంటుందని, నోటి నుండి నురగ వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అలీమ్, సుకేష్ పాల్, శ్రీకాంత్, దేవిదాస్,ఘన్ని, మైనొద్దీన్, బసంతి, యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు

# శివశక్తి మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



రాయికోడ్ 15 సెప్టెంబర్)
సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల శివశక్తి కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు,హనుమాన్ మందిరంలో జరిగిన సమావేశంలో ఉమ్మడి మెదక్ జిల్లా సమన్వయకర్త ఎంపీ శ్యామ్ రావు అధ్యక్షతన జహీరాబాద్ శివశక్తి ఉపాధ్యక్షుడు వెంకటేశం సమక్షంలో ఎన్నుకున్న రాయికోడ్ మండల కమిటీ అధ్యక్షుడిగా సిరూర్ గ్రామస్థుడు గణేష్,ఉపాధ్యక్షుడిగా పి.తుకారం (అల్లాపూర్),ప్రధాన కార్యదర్శిగా ఎ.బస్వరాజ్(ఇటికేపల్లి),కార్యదర్శులుగా శివశంకర్ (రాయికోడ్), ప్రభు(మహోబాత్ పూర్), ఐ.చంద్రకాంత్ (రాయికోడ్),ట్రెజరర్ గా ఎం.దుర్గయ్య (మహ్మదాపూర్),సలహాదారులుగా గారెల రవికుమార్,మామిడిపల్లి విశ్వనాథ్,జి.అంజయ్య ను ఎన్నుకున్నారు.

# సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి చుక్కెదురు

వివరాల్లోకి వెళితే, స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీఓ 9పై హైకోర్టు గతంలో స్టే విధించింది. ఈ స్టేను సవాలు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. రాష్ట్రవ్యాప్తంగా కులగణన సర్వే నిర్వహించి, శాస్త్రీయంగానే రిజర్వేషన్లను పెంచాలని నిర్ణయించామని, దీనిపై అసెంబ్లీలో కూడా అన్ని పార్టీలు ఏకాభిప్రాయం వ్యక్తం చేశాయని కోర్టుకు వివరించారు.అయితే, రిజర్వేషన్లు 50 శాతం మించరాదని గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన కృష్ణమూర్తి తీర్పు స్పష్టంగా చెబుతోందని ప్రతివాదుల తరఫు న్యాయవాది బలంగా వాదించారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం, ఈ అంశంపై ఇప్పటికే హైకోర్టులో విచారణ కొనసాగుతున్నందున తాము జోక్యం చేసుకోలేమని తేల్చిచెప్పింది. ఈ దశలో పిటిషన్‌ను విచారణకు స్వీకరించలేమని పేర్కొంటూ కొట్టివేసింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో సంబంధం లేకుండా ఈ కేసులో విచారణను కొనసాగించాలని హైకోర్టుకు సూచించింది.సుప్రీంకోర్టు తాజా తీర్పుతో రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై మళ్లీ ఉత్కంఠ నెలకొంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తదుపరి ఎలాంటి చర్యలు తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది. త్వరలో జరగనున్న కేబినెట్ సమావేశంలో ఈ అంశంపై చర్చించి కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది

# బెస్ట్ అవైలబుల్ పాఠశాలల విద్యార్థుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

## -పి ప్రావీణ్య, జిల్లా కలెక్టర్.

సంగారెడ్డి)
బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ,గిరిజన సంక్షేమ శాఖ,ల ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యాసంస్థలు బెస్ట్ అవైలబుల్ పాఠశాలలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా నుండి కలెక్టర్ పి ప్రావీణ్య , సంక్షేమ శాఖల అధికారులు ఈ వీ.సీలో పాల్గొన్నారు. రాష్ట్రంలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంక్షేమంపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ స్కీం కింద ఎంపిక చేసిన పాఠశాలలో చదివే షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు చెందిన విద్యార్థుల సంక్షేమంపై ఆయా జిల్లాల కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని, విద్యార్థులకు అందిస్తున్న బోధన, ఆరోగ్యం, మెనూ ప్రకారం భోజనం, ఇతర మౌలిక వసతుల అమలుపై పాఠశాలలను సందర్శించి పరిశీలించాలని తెలిపారు . వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్, అధికారులతో మాట్లాడారు... జిల్లాలోని బెస్ట్ అవైలబుల్ పాఠశాలల విద్యార్థుల సంక్షేమం, సమస్య పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి పాఠశాలలో సమగ్రమైన విధంగా ఉన్నారని నిర్ధారించుకోవాలని, సమస్యల పరిష్కారంపై పాఠశాల యాజమాన్యాలతో చర్చించి తగు చర్యలు తీసుకోవాలని, విద్యా సంవత్సరంలో విద్యాబోధనలో ఎలాంటి ఆటంకం రాకుండా ఉండాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి , సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు .

# హరీష్ రావును కలిసిన బిఆర్ఎస్ యువ నాయకులు.

సదాశివ పేట)
హైదరాబాదులోని హరీష్ రావు నివాసంలో సదాశివపేట టిఆర్ఎస్ యువనాయకులు సాయి తేజ పాటిల్ , అభిషేక్ పాటిల్ ఆధ్వర్యంలో హరీష్ రావును కలిసి శాలువా వేసి, పుష్పగుచ్చం తో దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సాయి తేజ అభిషేక్ లు మాట్లాడుతూ యువత రాజకీయాల్లో ముందుండాలని, నేటి యువకులే రేపటి యువ నాయకులుగా రాజకీయాల్లో ఎదగాలని, సమాజ సేవలో ముందుండాలని హరీష్ రావు ప్రశంసించారన్నారు. ఈ కార్యక్రమంలో శరత్, గణేష్, మోసిన్, దుర్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ అంతరాయం..

- గుమ్మడిదల)
నేడు విద్యుత్ అంతరాయం..గురువారం 16. అక్టోబర్ నాడు 132 కేవి గుమ్మడిదల జిన్నారం మండలం గుమ్మడిదల మండలంలోని 33/11 కెవి సబ్ స్టేషన్లకు ఆయా గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఇండస్ట్రియల్ ఫీడర్లలకు ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 02.00 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏడిఈ దుర్గాప్రసాద్ ఓ ప్రకటనలో గుమ్మడిదల విలేకరులకు తెలిపారు ఎందుకు రాను పారిశ్రామికవేత్తలు వినియోగదారులు సమస్యను దృష్టిలో పెట్టుకొని విద్యుత్ అధికారులకు సహకరించాలని కోరుతున్నాం కార్యక్రమంలో గుమ్మడిదల ఏఈ రవీందర్ జిన్నారం ఏఈ వెంకటేశ్వర్లు విద్యుత్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సమగ్ర కూరగాయల వ్యవసాయం తేనెటీగల పెంపకం వర్మి కంపోస్ట్ తయారీ గురించి రైతులకు అవగాహన సదస్సు....

## - ఉద్యాన శాఖ అధికారి అనూష రెడ్డి....

- గుమ్మడిదల )
సమగ్ర కూరగాయల వ్యవసాయం తేనెటీగల పెంపకం వర్మి కంపోస్ట్ తయారీ గురించి బుధవారం రైతులతో ఉద్యాన శాఖ అధికారి అనూష రెడ్డి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అనూష రెడ్డి మాట్లాడుతూ గుమ్మడిదల మండలంలోని నల్లవల్లి పంచాయతీ పరిధిలోని రైతులకు రాష్ట్రీయ కృషి వికాస్ యువజన పథకం కింద వర్ష ఆధారిత కూరగాయల పంటల అభివృద్ధి పథకం ద్వారా కూరగాయలు వేసుకునే రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టినటువంటి పథకాలను రైతులకు వివరంగా వివరించారు. తేనెటీగల పెంపకంతో పాటు వర్మి కంపోస్ట్ ఎరువులను రైతులే తయారు చేసుకునే విధంగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ ఇన్చార్జ్ సిహెచ్ పండరి, ఏఈఓ అస్మిత రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి.

ఝరాసంగం)
పాడి పశు పెంపకందారులు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించాలని పశు వైద్యాధికారులు సూచించారు.మండల పరిధిలోని కమాల్ పల్లి గ్రామాలలో చేపట్టిన ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ ముఖ్య అతిథులు గా హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు రాకుండా రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలన్నారు..ఈ నెల అక్టోబర్ 15 నుండి నవంబర్ 14 వరకు ప్రతి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఝరాసంగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హనుమంతరావు పాటిల్, ఆలయ చైర్మన్ శేఖర్ పాటిల్,సీనియర్ నాయకులు సంగ్రామ్ పాటిల్, మారుతీరావు పాటిల్, వేణుగోపాల్ రెడ్డి,కొల్లూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దప్పూరు సంగమేష్, వనంపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నవీన్ పాటిల్, యూత్ కాంగ్రెస్ ఝరాసంగం మండల ప్రధాన కార్యదర్శి చింతలగట్టు శివరాజ్, వినయ్ చిన్న,పాండు ముదిరాజ్,తెలంగాణ వాణి రిపోర్టర్ నగేష్,బ్యాంక్ మిత్ర సంజీవ్,పశువులు వైద్యులు మరియు మండల సిబ్బంది,డాక్టర్ జాన్ శ్రీ కాంత్ పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

Printed, Published and Owned by GURAM ASHOK KUMAR, Printed at M/s. Aruna Printers, H.NO. 25-4-34/G 1, Kothapalli, TIRUPATHI, Chittoor District, Andhra Pradesh and Published from H. No. 1-86, Vembakam Village, Nagalapuram Mandalam-517 589, Chittoor District, AndhraPradesh. RNI : APTEL/2021/80235umar, RNI Title code No.APTEL15879, Phone No. 9704019532, email id : ashokngp.ap@gmail.com.